E-KABURU E-PAPER
# ఈ-కబురు
ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం
@ekaburu.com
(తేదీ) 10-07-2025 (వారం) గురువారం
హైదరాబాద్ పేజీలు–6
e-kaburu.com



జూన్‌లో రికార్డు స్థాయిలో(సిప్) పెట్టుబడులు
» 4లో


క్రికెట్ టీమ్‌ను కొన్న చాహల్ గర్ల్ ఫ్రెండ్..?
» 6లో



ఈపీఎఫ్‌వో ఈఎల్ఐ స్కీమ్‌కు పటిష్ట వ్యవస్థ
» 4లో



బంగ్లా, పెద్ద కారు, డైమండ్స్.. ఇవే కోరుకున్నా.. సామాజిక సేవ నావల్ల కాదు!
» 5లో



# మోడీకి నమీబియా అత్యున్నత పౌరపురస్కారం.. 27వ అంతర్జాతీయ గౌరవం!

- నమీబియాకు ప్రధాని మోదీ పిలుపు
- పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రసంగం



ఈ కబురు,విండోహెక్: అంతర్జాతీయ వ్యవహారాల్లో ఆఫ్రికా పాత్రను భారత్ గుర్తిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. అధికారం, ఆధిపత్యం ద్వారా కాకుండా, భాగస్వామ్యం, దౌత్యంతో భవిష్యత్తును నిర్ణయించేందుకు భారత్, నమీబియా కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. బుధవారం రిపబ్లిక్ ఆఫ్ నమీబియా పార్లమెంట్ సంయుక్త సమావేశంలో మోదీ ప్రసంగించారు. ఆఫ్రికా ఖండం కేవలం ముడి సరుకులకు వనరుగా మిగిలిపోవద్దని.. విలువ సృష్టి, సుస్థిరాభివృద్ధిలో నాయకత్వ పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.
రక్షణ రంగంలో ఆఫ్రికాతో సహకారాన్ని మరింత పెంపొందించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఇండియా అభివృద్ధి అనుభవాలను నమీబియాతో, ఆఫ్రికాతో పంచుకోవడం గర్వకారణమని చెప్పారు. "ఆఫ్రికాతో బంధానికి 2018లో 10 సూత్రాలు ప్రతిపాదించా. వాటికి కట్టుబడి ఉన్నాం. గౌరవం, సమానత్వం, పరస్పర ప్రయోజనాల ఆధారంగా ఆ సూత్రాలు రూపొందాయి. మనం ఒకరితో ఒకరు పోటీ పడడం కాదు.. ఒకరికొకరం సహకరించుకోవాలి. కలసికట్టుగా ఎదగడం మన లక్ష్యం కావాలి'' అని స్పష్టంచేశారు. ఇది క్రికెట్ గ్రౌండ్‌లో వార్మప్
భారత్, నమీబియా మధ్య బలమైన చరిత్రాత్మక, సాంస్కృతిక సంబంధాలు ఉన్నాయని ప్రధాని మోదీ గుర్తుచేశారు. నమీబియాతో స్నేహ సంబంధాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఇండియాలో చీతాల పునరుద్ధరణ ప్రాజెక్టుకు నమీబియా ఎంతగానో సహకరించిందని అన్నారు. నమీబియాలో తదుపరి తరం శాస్త్రవేత్తలు, డాక్టర్లు, నాయకులకు సహకారం అందిస్తామని ప్రకటించారు. రేడియో థెరఫీ మిషన్లు సరఫరా చేయబోతున్నామని వివరించారు.

తరువాయి 2లో

# కీలక ప్రాజెక్టులకు పచ్చజెండా

» ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, రాయలసీమ ఎత్తిపోతల, వేదవతి, రాజోలిబండ..
» నిలిపివేసిన ఎన్నో ప్రాజెక్టులు మళ్లీ పట్టాల పైకి
» రాష్ట్ర మంత్రిమండలి ఆమోదంతో అడుగులు ముందుకు



ఈ కబురు, అమరావతి: రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడేనాటికి అసలు ప్రారంభించని, 25% లోపు పనులు పూర్తయిన ప్రాజెక్టులను నిలుపుదల చేస్తూ గతంలో తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం కొంత సడలించింది. అలా నిలిచిపోయిన ప్రాజెక్టుల్లో ప్రజలకు ఉపయోగపడేవాటిని తిరిగి చేపట్టాలని నిర్ణయించింది. జలవనరులశాఖ ఉన్నతాధికారులు, స్థానిక చీఫ్ ఇంజినీర్లు, ప్రజాప్రతినిధులు, ఆర్థికశాఖ సంయుక్తంగా కసరత్తు చేసి అలాంటి 71 పనులను తిరిగి చేపట్టేందుకు నిర్ణయించారు. ఇందులో ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లోని అనేక కీలక ప్రాజెక్టులు ఉన్నాయి. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి రెండు దశల్లోని నాలుగు ప్యాకేజీలు, మహేంద్రతనయ, రాయలసీమ ఎత్తిపోతల, వంశధార వరద కట్టల నిర్మాణం, తెన్నేటి విశ్వనాథం పెద్దేరు రిజర్వాయర్ ప్రాజెక్టు, ఉప్పుటేరుపై రెగ్యులేటర్, గోదావరి పెన్నా అనుసంధానం తొలిదశ పనులు, వరికపూడిశిల ఎత్తిపోతల, రాళ్లపాడు ప్రాజెక్టు అదనపు స్పిల్ వే నిర్మాణం, సోమశిల స్వర్ణముఖి లింకు కాలువ పథకం, వేదవతి ఎత్తిపోతల పథకం, రాజోలిబండ మళ్లింపు పథకం తదితరాలు ఉన్నాయి. ఈ పథకాలన్నింటికీ రూ.27,941.34 కోట్ల అంచనా విలువతో ఇప్పటికే పాలనామోదం ఇచ్చారు. ఈ ప్రాజెక్టులకు ఇంతవరకు రూ.1,350.17 కోట్ల పనులు చేసినట్లు గుర్తించారు.

**ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఈఐయూ) 2025-29 కాలానికి రూపొందించిన ర్యాంకుల్లో 6.9 స్కోర్ నమోదు చేసి, దేశంలో నాలుగో స్థానంలో నిలిచిందని మంత్రివర్గ సమావేశంలో చంద్రబాబు తెలిపారు. మరింత మెరుగైన పనితీరుతో రాబోయే రోజుల్లో రాష్ట్రం మొదటి స్థానానికి చేరుతుందని చెప్పారు.**

తరువాయి 3లో



# చైనా ప్రాజెక్టు ఓ 'వాటర్ బాంబు'.. అరుణాచల్ సీఎం ఆందోళన

**ఈ కబురు:చైనా నిర్మించ తలపెట్టిన భారీ జలవిద్యుత్ ప్రాజెక్టుపై మన సరిహద్దు రాష్ట్రాల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ మరోసారి ఇదే అంశంపై స్పందించారు. ఆ మెగా డ్యామ్ ఒక వాటర్ బాంబ్ అని, అస్తిత్వానికి ముప్పు అని వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఓ వార్తా సంస్థతో మాట్లాడారు. "సమస్య ఏమిటంటే చైనాను విశ్వసించలేం. వారు ఏం చేస్తారో తెలియదు. చైనా నుంచి వచ్చే సైనికపరమైన ముప్పును పక్కనపెడితే..**

తరువాయి 3లో

మస్క్‌కు బిగ్ షాక్.. 'ఎక్స్' సీఈవో పదవికి లిండా యాకరినో రాజీనామా
» 4లో



అమిత్ షా తెలంగాణ పర్యటన ఖరారు
» 2లో



ఇంటర్ విద్యార్థి ప్రతిభకు ముగ్ధుడైన పవన్.. రూ.లక్ష ప్రోత్సాహకం అందజేత
తరువాయి 2లో



# మీరు ఎప్పుడంటే అప్పుడే.. కేసీఆర్‌కు సీఎం రేవంత్ సవాల్



- అసెంబ్లీ, మండలి సమావేశాలు ఏర్పాటు చేస్తాం
- లేదంటే ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో మాక్ అసెంబ్లీ పెడదాం
- అక్కడికి మా మంత్రులను పంపిస్తా..పిలిస్తే నేనూ వస్తా
- మాజీ సీఎం కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్

ఈ కబురు, హైదరాబాద్: మాజీ సీఎం కేసీఆర్ సుదీర్ఘ అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని ఆయన ఏ తారీఖు ఇచ్చినా శాసనసభ, మండలి సమావేశాలు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. 'కృష్ణా, గోదావరి జలాలకు సంబంధించి ఉమ్మడి రాష్ట్రంలో, ఆ తర్వాత తొమ్మిదిన్నరేళ్లలో మీరు, ఏడాదిన్నరలో మేము తీసుకున్న నిర్ణయాలపై చర్చిద్దాం..' అని కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. న్యాయ, సాగునీటి రంగ నిపుణులను పిలిపించి వారి అభిప్రాయాన్ని కూడా ప్రజలకు వినిపిద్దామని అన్నారు. 'ఏ చిన్న గందరగోళం ఏర్పడకుండా, ఎవరి గౌరవానికి భంగం కలిగించకుండా చట్ట పరిధిలో సభ నిర్వహించే బాధ్యత నాది. ఆరోగ్యం సహకరించక కేసీఆర్ రాకపోతే ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు మా మంత్రుల బృందాన్ని పంపిస్తా. తారీఖు చెప్తే మా వాళ్లు మొత్తం సెటప్ తీసుకుని వస్తారు.
అక్కడే మాక్ అసెంబ్లీ నిర్వహించి చర్చ పెడదాం. కోదండరాం అందులో కూర్చోవాలి. కేసీఆర్ పిలిస్తే నేనూ వస్తా..' అని సీఎం సవాల్ విసిరారు. మేడిగడ్డ బరాజ్‌కు సంబంధించి తప్పుడు నిర్ణయాలు, ఏపీ కృష్ణా జలాల అక్రమ తరలింపు అంశాలపై బుధవారం ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్ నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సందర్భంగా ఆయన మాట్లాడారు.

తరువాయి 2లో

# కల్తీ కల్లు ఘటనలో ఐదుకి చేరిన మృతులు



» ఆరుకు చేరిన మృతుల సంఖ్య
» ఆస్పత్రుల్లో 32 మందికి చికిత్స
» వీరిలో నలుగురి పరిస్థితి విషమం
» కల్లు దుకాణం నిర్వాహకుల అరెస్టు
» బాధితులను పరామర్శించిన మంత్రి జూపల్లి

ఈ కబురు, హైదరాబాద్: కల్తీ కల్లు మృతులు, బాధితులు అంతకంతకూ పెరుగుతున్నారు. కూకట్‌పల్లి, హైదర్‌నగర్ కల్లు దుకాణాల్లో కల్తీ కల్లు సేవించినవారిలో మూడు రోజుల క్రితం ఇద్దరు మరణించగా, బుధవారం మరో నలుగురు మృతిచెందారు. బాధితుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. బుధవారం రాత్రి వరకు 31 మంది నిమ్స్‌లో, రామ్‌దేవ్‌రావ్ ఆస్పత్రిలో ఒకరు చికిత్స పొందుతున్నారు. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. కల్తీ కల్లు తాగి బొజ్జయ్య, నారమ్మ అనే వ్యక్తులు సోమవారం మృతిచెందిన విషయం తెలిసిందే. బుధవారం సీతారాం (47) అనే వ్యక్తి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. హైదర్‌నగర్‌కు చెందిన స్వరూప (61) సాయంత్రం 4 గంటలకు మృతి చెందగా, సాయిచరణ్ కాలనీకి చెందిన మౌనిక (24) సాయంత్రం 6 గంటలకు మరణించింది. రాత్రి 8 గంటలకు నారాయణ అనే వ్యక్తి రామ్‌దేవ్ రావ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.
గాంధీ ఆస్పత్రిలో చేరిన విజయ్, కృష్ణయ్య అనే బాధితులను మెరుగైన చికిత్స కోసం నిమ్స్‌కు తరలించినట్లు గాంధీ ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ సునీల్‌కుమార్ తెలిపారు. నిమ్స్‌లో మోహనప్ప, పెంటయ్య, యాదగిరి, రాములు అనే బాధితులు ఇప్పటికే వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. మాధవి, యోబు, నర్సింహా, దేవదాసు, గోవిందమ్మ, లక్ష్మీ, కోటేశ్వరరావు, పోచమ్మ,ప్రమీల తదితరులకు వైద్యం అందిస్తున్నట్లు నిమ్స్ వర్గాలు తెలిపాయి.

తరువాయి 2లో

డబుల్ ఇంజిన్ సర్కార్ ఉన్న గుజరాత్, బిహార్‌లో వంతెనలు కూలుతున్నాయి: కేటీఆర్



తరువాయి 3లో

విద్యార్థులకు ఒకపూట అన్నం పెట్టే పరిస్థితిలో కూడా లేరా?: ప్రభుత్వానికి హరీశ్‌రావు ప్రశ్న



తరువాయి 3లో

ఈ-కబురు

10-07-2025

గురువారం

e-kaburu.com

మొదటి పేజీ తరువాయి

# మోడీకి నమీబియా అత్యున్నత పౌరపురస్కారం.. 27వ అంతర్జాతీయ గౌరవం!





విండోహెక్: అంతర్జాతీయ వ్యవహారాల్లో ఆఫ్రికా పాత్రను భారత్ గుర్తిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. అధికారం, ఆధిపత్యం ద్వారా కాకుండా, భాగస్వామ్యం, దౌత్యంతో భవిష్యత్తును నిర్ణయించేందుకు భారత్, నమీబియా కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. బుధవారం రిపబ్లిక్ ఆఫ్ నమీబియా పార్లమెంట్ సంయుక్త సమావేశంలో మోదీ ప్రసంగించారు. ఆఫ్రికా ఖండం కేవలం ముడి సరుకులకు వనరుగా మిగిలిపోవద్దని.. విలువ సృష్టి, సుస్థిరాభివృద్ధిలో నాయకత్వ పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

రక్షణ రంగంలో ఆఫ్రికాతో సహకారాన్ని మరింత పెంపొందించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఇండియా అభివృద్ధి అనుభవాలను నమీబియాతో, ఆఫ్రికాతో పంచుకోవడం గర్వకారణమని చెప్పారు. ''ఆఫ్రికాతో బంధానికి 2018లో 10 సూత్రాలు ప్రతిపాదించా. వాటికి కట్టుబడి ఉన్నాం. గౌరవం, సమానత్వం, పరస్పర ప్రయోజనాల ఆధారంగా ఆ సూత్రాలు రూపొందాయి. మనం ఒకరితో ఒకరు పోటీ పడడం కాదు.. ఒకరికొకరం సహకరించుకోవాలి. కలసికట్టుగా ఎదగడం మన లక్ష్యం కావాలి'' అని స్పష్టంచేశారు.

ఇది క్రికెట్ గ్రౌండ్‌లో వార్మప్

భారత్, నమీబియా మధ్య బలమైన చరిత్రాత్మక, సాంస్కృతిక సంబంధాలు ఉన్నాయని ప్రధాని మోదీ గుర్తుచేశారు. నమీబియాతో స్నేహ సంబంధాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టంచేశారు. ఇండియాలో చీతాల పునరుద్ధరణ ప్రాజెక్టుకు నమీబియా ఎంతగానో సహకరించిందని అన్నారు. నమీబియాలో తదుపరి తరం శాస్త్రవేత్తలు, డాక్టర్లు, నాయకులకు సహకారం అందిస్తామని ప్రకటించారు. రేడియో థెరఫీ మిషన్లు సరఫరా చేయబోతున్నామని వివరించారు.

ఇండియా-నమీబియా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 800 మిలియన్ డాలర్లకు చేరిందని, ఇది క్రికెట్ గ్రౌండ్‌లో వార్మప్ మాత్రమేనని, ఇకపై మరింత వేగంగా పరుగులు చేయాలని పిలుపునిచ్చారు. నమీబియాకు తొలి అధ్యక్షురాలిగా ఎన్నికైనందుకు నెటుంబో నంది-ఎన్‌డైత్వాను ప్రధాని మోదీ అభినందించారు. భిన్న నేపథ్యం కలిగిన పౌరుల ఎదుగుదలకు నమీబియా రాజ్యాంగం చక్కటి తోడ్పాటు అందిస్తోందని ప్రశంసించారు. భారత రాజ్యాంగం సమానత్వం, స్వేచ్ఛ, న్యాయాన్ని బోధిస్తోందన్నారు. ఒక నిరుపేద గిరిజన మహిళ రాష్ట్రపతి అయ్యారంటే అది భారత రాజ్యాంగం గొప్పతనమేనని వ్యాఖ్యానించారు. సాధారణ కుటుంబంలో జన్మించిన తాను ప్రధానమంత్రి అయ్యానంటే అందుకు తమ రాజ్యాంగమే కారణమన్నారు.

సంబంధాలు బలోపేతం చేసుకుందాం

ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం చేసుకోవాలని, కీలక రంగాల్లో కలిసికట్టుగా పనిచేయాలని, పరస్పరం సహకరించుకోవాలని భారత్, నమీబియా నిర్ణయించుకున్నాయి. ద్వైపాక్షిక పర్యటన నిమిత్తం భారత ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం నమీబియా చేరుకున్నారు. అధికార లాంఛనాలతో ఆయనకు ఘన స్వాగతం లభించింది. తొలుత స్టేట్‌హౌస్‌లో నమీబియా అధ్యక్షురాలు నెటుంబో నంది-ఎన్‌డైత్వాతో మోదీ సమావేశమయ్యారు. డిజిటల్ సాంకేతికత, రక్షణ, వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, అరుదైన ఖనిజాలు, విద్య తదితర రంగాల్లో పరస్పర సహకారాన్ని బలోపేతం చేయడానికి చేపట్టాల్సిన చర్యలు, అందుబాటులో ఉన్న మార్గాలపై చర్చించారు.

నాలుగు ఒప్పందాలపై సంతకాలు

నాలుగు ముఖ్యమైన ఒప్పందాలపై భా రత్, నమీబియా సంతకాలు చేశాయి. ఆరోగ్యం, ఔషధ రంగాల్లో సహకారంతోపాటు నమీబియాలో ఆంట్రప్రెన్యూ ర్‌షిప్ డెవలప్‌మెంట్ సెంటర్, సీడీఆర్ఐ ఫ్రేమ్‌వర్క్, గ్లోబల్ బయోఫ్యూయెల్స్ అలయెన్స్ ఫ్రేమ్‌వర్క్ ఏర్పాటు కోసం రెండు దేశాల మధ్య ఈ ఒప్పందాలు కుదిరాయి.

మోదీకి నమీబియా అత్యున్నత పురస్కారం

ప్రధాని మోదీని నమీబియా ప్రభుత్వం తమ అత్యున్నత పౌర పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ ద మోస్ట్ ఏన్షియెంట్ వెల్‌విషియా మిరాబిలిస్'తో సత్కరించింది. నమీబియా అధ్యక్షురాలు నెటుంబో ఆయనకు ఈ అవార్డు ప్రదానం చేశారు. భారత్, నమీబియా మధ్య చెదిరిపోని స్నేహానికి ఈ అవార్డు ఒక ప్రతీకగా నిలుస్తోందని మోదీ పేర్కొన్నారు. ఇరుదేశాల ప్రజలకు దీన్ని అంకితం చేస్తున్నానని తెలిపారు. నమీబియా అత్యున్నత పౌర పురస్కారం స్వీకరించిన తొలి భారతీయ నాయకుడిగా మోదీ రికార్డుకెక్కారు.



మొదటి పేజీ తరువాయి

# కల్తీ కల్లు ఘటనలో ఐదుకి చేరిన మృతులు



ఈ కబురు, హైదరాబాద్: కల్తీ కల్లు మృతులు, బాధితులు అంతకంతకూ పెరుగుతున్నారు. కూకట్‌పల్లి, హైదర్‌నగర్ కల్లు దుకాణాల్లో కల్తీ కల్లు సేవించినవారిలో మూడు రోజుల క్రితం ఇద్దరు మరణించగా, బుధవారం మరో నలుగురు మృతిచెందారు. బాధితుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. బుధవారం రాత్రి వరకు 31 మంది నిమ్స్‌లో, రామ్‌దేవ్‌రావ్ ఆస్పత్రిలో ఒకరు చికిత్స పొందుతున్నారు. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. కల్తీ కల్లు తాగి బొజ్జయ్య, నారమ్మ అనే వ్యక్తులు సోమవారం మృతిచెందిన విషయం తెలిసిందే. బుధవారం సీతారాం (47) అనే వ్యక్తి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. హైదర్‌నగర్‌కు చెందిన స్వరూప (61) సాయంత్రం 4 గంటలకు మృతి చెందగా, సాయిచరణ్ కాలనీకి చెందిన మౌనిక (24) సాయంత్రం 6 గంటలకు మరణించింది. రాత్రి 8 గంటలకు నారాయణ అనే వ్యక్తి రామ్‌దేవ్ రావ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గాంధీ ఆస్పత్రిలో చేరిన విజయ్, కృష్ణయ్య అనే బాధితులను మెరుగైన చికిత్స కోసం నిమ్స్‌కు తరలించినట్లు గాంధీ ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ సునీల్‌కుమార్ తెలిపారు. నిమ్స్‌లో మోహనప్ప, పెంటయ్య, యాదగిరి, రాములు అనే బాధితులు ఇప్పటికే వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. మాధవి, యోబు, నర్సింహా, దేవదాసు, గోవిందమ్మ, లక్ష్మీ, కోటేశ్వరరావు, పోచమ్మ,ప్రమీల తదితరులకు వైద్యం అందిస్తున్నట్లు నిమ్స్ వర్గాలు తెలిపాయి.

కల్తీ కల్లు విక్రయిస్తే కఠిన చర్యలు: జూపల్లి

రాష్ట్రంలో కల్తీ కల్లు విక్రయించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి జూపల్లి కృష్ణారావు హెచ్చరించారు. బుధవారం ఆయన ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. కల్తీ కల్లు సరఫరా చేసినవారిని అరెస్టు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కల్తీ కల్లును పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపామని, నివేదికలు వచ్చాక పూర్తి వివరాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు. బాధితుల్లో నలుగురి పరిస్థితి విషమంగా ఉందని, మిగతావారు కోలుకుంటున్నారని నిమ్స్ జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డా.ఎంవీఎస్ సుబ్బలక్ష్మి తెలిపారు. బాధితులను ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పరామర్శించారు. బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఐదుమంది అరెస్టు

కల్తీ కల్లు ఘటనలో ఐదుగురిని అరెస్టు చేసినట్లు మేడ్చల్ జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ షానవాజ్ ఖాసిం తెలిపారు. దుకాణాల నిర్వాహకులు నగేష్ గౌడ్, బట్టి శ్రీనివాస్‌గౌడ్, టి.శ్రీనివాస్‌గౌడ్, టి.కుమార్‌గౌడ్, తీగల రమేశ్‌లను అదుపులోకి తీసుకుని కేసునమోదు చేసినట్లు చెప్పారు. హెచ్ఎంటీ కాలనీ, హైదర్‌నగర్, ఎస్పీనగర్ కల్లు దుకాణాలను సీజ్ చేశారు. కూకట్‌పల్లి, హైదర్‌నగర్ కల్లు కాంపౌండ్‌లో లభించిన 674 లీటర్ల కల్లును స్వాధీనం చేసుకున్నారు. మృతులు స్వరూప కుమారుడు, సీతారాం భార్య కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

మొదటి పేజీ తరువాయి

# ఇంటర్ విద్యార్థి ప్రతిభకు ముగ్ధుడైన పవన్.. రూ.లక్ష ప్రోత్సాహకం అందజేత



**ఈ కబురు,మంగళగిరి: అతి తక్కువ ఖర్చుతో, బ్యాటరీతో నడిచే సైకిల్‌ను రూపొందించిన విజయనగరం జిల్లాకు చెందిన ఇంటర్ విద్యార్థి రాజాపు సిద్ధూని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు. వినూత్న ఆలోచనతో సరికొత్త ఆవిష్కరణకు రూపం ఇచ్చిన సిద్ధూ గురించి సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న పవన్.. అతణ్ని మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయానికి పిలిపించుకుని మాట్లాడారు. అతని ఆలోచనలు తెలుసుకుని అబ్బురపడ్డారు.**

**సిద్ధూ రూపొందించిన గ్రాసరీ గురూ వాట్సప్ సర్వీస్ బ్రోచర్ చూసి ప్రత్యేకంగా అభినందించారు. అతని ఆలోచనలకు మరింత పదునుపెట్టాలని ఆకాంక్షిస్తూ రూ. లక్ష ప్రోత్సాహకం అందించారు. ఆ సైకిల్‌పై సిద్ధూని కూర్చోబెట్టుకొని నడిపారు. సిద్ధూది విజయనగరం జిల్లాలోని జాడవారి కొత్తవలస గ్రామం. తన ఇంటి నుంచి దూరంగా ఉన్న కాలేజీకి వెళ్లేందుకు ఇబ్బంది పడ్డ సిద్ధూ.. స్వయంగా ఒక బ్యాటరీ సైకిల్‌కు రూపకల్పన చేశాడు. ఈ సైకిల్‌ను మూడు గంటలు పాటు ఛార్జ్ చేస్తే 80 కిలోమీటర్లు ప్రయాణించగలదని సిద్ధూ పేర్కొన్నాడు.**

మొదటి పేజీ తరువాయి

# మీరు ఎప్పుడంటే అప్పుడే.. కేసీఆర్‌కు సీఎం రేవంత్ సవాల్




ఈ కబురు, హైదరాబాద్: మాజీ సీఎం కేసీఆర్ సుదీర్ఘ అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని ఆయన ఏ తారీఖు ఇచ్చినా శాసనసభ, మండలి సమావేశాలు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. 'కృష్ణా, గోదావరి జలాలకు సంబంధించి ఉమ్మడి రాష్ట్రంలో, ఆ తర్వాత తొమ్మిదిన్నరేళ్లలో మీరు, ఏడాదిన్నరలో మేము తీసుకున్న నిర్ణయాలపై చర్చిద్దాం..' అని కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. న్యాయ, సాగునీటి రంగ నిపుణులను పిలిపించి వారి అభిప్రాయాన్ని కూడా ప్రజలకు వినిపిద్దామని అన్నారు. 'ఏ చిన్న గందరగోళం ఏర్పడకుండా, ఎవరి గౌరవానికి భంగం కలిగించకుండా చట్ట పరిధిలో సభ నిర్వహించే బాధ్యత నాది. ఆరోగ్యం సహకరించక కేసీఆర్ రాకపోతే ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు మా మంత్రుల బృందాన్ని పంపిస్తా. తారీఖు చెప్తే మా వాళ్లు మొత్తం సెటప్ తీసుకుని వస్తారు. అక్కడే మాక్ అసెంబ్లీ నిర్వహించి చర్చ పెడదాం. కోదండరాం అందులో కూర్చోవాలి. కేసీఆర్ పిలిస్తే నేనూ వస్తా..' అని సీఎం సవాల్ విసిరారు. మేడిగడ్డ బరాజ్‌కు సంబంధించి తప్పుడు నిర్ణయాలు, ఏపీ కృష్ణా జలాల అక్రమ తరలింపు అంశాలపై బుధవారం ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్ నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సందర్భంగా ఆయన మాట్లాడారు.

**చట్ట సభల్లో చర్చిద్దాం..లేదంటే ఫామ్‌హౌస్‌కు వస్తా**

'చట్టసభల్లో కృష్ణా, గోదావరి జలాలపై చర్చకు ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ ఏ తారీఖున వస్తారో చెబుతూ స్పీకర్‌కు లేఖ రాయమన్నాం. అంతేకానీ సవాలు విసరలేదు. ఆయన (కేటీఆర్) సడన్‌గా బయలుదేరిండు. పేరు ప్రస్తావిస్తే నా స్థాయి తగ్గుతుంది. పొద్దటి పూట క్లబ్బుల్లో, రాత్రిపూట పబ్బుల్లో చర్చజేద్దామని ఉబలాటపడుతున్నడు. వీధుల్లో, క్లబ్బుల్లో, పబ్బుల్లో కాకుండా మనం చట్టసభల్లో చర్చిద్దాం. క్లబ్బులు, పబ్బులకు, ఆ కల్చర్‌కు నేను చదువుకునే రోజుల నుంచే దూరం. నన్ను వాటికి పిలవద్దు. అయితే అసెంబ్లీకి, లేకుంటే మండలికి, లేకపోతే ఎర్రవల్లి ఫార్మ్‌హౌస్‌కి వస్తా..' అని రేవంత్ అన్నారు.

**వీధి భాగోతాలు మంచివి కావు..**

'ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ ఆరోగ్యం బాగుండాలి. ప్రజలకు ఉపయోగపడాలని అని నేను అంటుంటే ఆయన ఎందుకూ పనికి రాడు..ఆయనతో ఏం పని అని ఆయన కొడుకు (కేటీఆర్) అంటాడు. నేపాల్‌లో రాజ్యం రాలేదని డిన్నర్‌కి పిలిపించి (యువరాజు)16 మందిని ఏకే 47తో పటపటా కాల్చిండు. అందరూ పోయాక వాడొకడే మిగిలి నేపాల్‌కు రాజైండు. కుటుంబంలో సమస్యలుంటే కుటుంబ పెద్దలు, కుల పెద్దలతో కూర్చొని పంచాయతీ తేల్చుకోవాలి. తమ్ముడు చెల్లెలకు, బావబామ్మర్దికి పంచాయతీలు ఉంటాయి. కానీ ఈ వీధి భాగోతాలు మంచివి కావు..' అని సీఎం వ్యాఖ్యానించారు.

**కేసీఆర్ ఏపీకి అన్నిరకాలుగా సహకరించారు**

'కృష్ణా జలాల్లో ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలను 2015, 2020లో కేసీఆర్ మంజూరు చేసి వచ్చిండు. సముద్రంలో కలుస్తున్న 3 వేల టీఎంసీలను కృష్ణా బేసిన్‌కు అక్కడి నుంచి పెన్నా బేసిన్‌కు తీసుకెళ్లండని ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి సలహాలిచ్చిండు. ఏపీకి అన్ని రకాలుగా సహకరించిండు. రాయలసీమను రత్నాల సీమ చేస్తానని ప్రకటించిండు. కృష్ణా బేసిన్‌లోని రైతులకు శాశ్వత మరణ శాసనం రాసే అధికారం కేసీఆర్‌కు ఎవరూ ఇవ్వలేదు. హైదరాబాద్‌లో ఏపీ, ఇతర రాష్ట్రాల ప్రజలు 20 శాతం ఉన్న నేపథ్యంలో ఉమ్మడి రాష్ట్ర కోటా నుంచి నగర అవసరాలను వేరు చేసి మిగిలిన జలాలను పంపకాలు చేద్దాం అని ఆనాడు కేసీఆర్ అని ఉంటే పరిస్థితి మరోలా ఉండేది..' అని రేవంత్‌రెడ్డి అన్నారు.

**కృష్ణా జలాల దోపిడీకి అవకాశం కల్పించారు**

'జూరాల ప్రాజెక్టు నుంచి రోజుకు 2 టీఎంసీల తరలింపు కోసం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల నిర్మాణానికి సర్వేలు జరపాలని 2011లో కిరణ్‌కుమార్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు జీవో ఇచ్చారు. అయితే కేసీఆర్ సోర్సు(నీటిని తీసుకునే ప్రదేశం)ను జూరాల నుంచి శ్రీశైలంకు మార్చడంతో తెలంగాణకు తీవ్ర నష్టం జరిగింది. తుంగభద్ర, కృష్ణా, భీమా నదుల నుంచి తెలంగాణలోని గద్వాల, ఆలంపూర్‌లో ముందుగా కృష్ణా జలాలు ప్రవేశిస్తాయి. ఆ నీళ్లను అక్కడే ఒడిసి పట్టుకుని తెచ్చుకుని ఉంటే.. ఈ రోజు శ్రీశైలం బ్యాక్‌వాటర్ వద్ద ఏపీకి మనం పైనుంచి వదిలితేనే నీళ్లు దొరుకుతుండే. పోతిరెడ్డిపాడు, రాయలసీమ, మల్యాల, ముచ్చుమర్రి లిఫ్టుల ద్వారా నీళ్లు తరలించుకుపోవడానికి ఏపీకి అవకాశం ఉండేది కాదు. కిందికి పోయాక పట్టుకోవాలనే నిర్ణయంతో పూర్తిగా రాయలసీమ ప్రాంతానికి నీళ్లు తరలిపోతున్నాయి. అక్కడి నుంచి అక్కడే దారిదోపిడీ చేసే అవకాశాన్ని ఏపీకి కేసీఆర్ కల్పించాడు..' అని ముఖ్యమంత్రి ఆరోపించారు.

సీమాంధ్ర పాలకుల కంటే వెయ్యి రెట్లు ఎక్కువ ద్రోహం

'శ్రీశైలం నుంచి ఏపీ పెద్ద మొత్తంలో నీళ్లు తీసుకుంటుండడంతో శ్రీశైలం, సాగర్, పులిచింతలలో విద్యుదుత్పత్తి అవకాశాన్ని తెలంగాణ కోల్పోయి ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతోంది. 'పాలమూరు' ప్రాజెక్టు సామర్థ్యాన్ని 2 టీఎంసీల నుంచి టీఎంసీకి తగ్గించి కేసీఆర్ మరో అన్యాయం చేశారు.

శ్రీశైలం నుంచి నీటి తరలింపు సామర్థ్యాన్ని ఏపీ రోజుకు 4 టీఎంసీల నుంచి 10 టీఎంసీలకు పెంచుకోగా, కేసీఆర్ మాత్రం తెలంగాణ సామర్థ్యాన్ని తగ్గించారు. కృష్ణా జలాల్లో కేసీఆర్ చేసిన ద్రోహం ఉమ్మడి రాష్ట్రంలో సీమాంధ్ర పాలకులు చేసిన అన్యాయం కంటే వెయ్యి రెట్లు ఎక్కువ.

**కేసీఆర్‌ను వంద కొరడా దెబ్బలు కొట్టాలి**

సీమాంధ్ర పాలకులను ఒక కొరడా దెబ్బ కొట్టాల్సి వస్తే కేసీఆర్‌ను వంద కొరడా దెబ్బలు కొట్టాల్సిందే. బేసిన్లు లేవు..భేషజాలు లేవని చెప్పే అధికారం కేసీఆర్‌కు ఎవరు ఇచ్చారు? ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పేరును కాళేశ్వరంగా మార్చి రంగారెడ్డి జిల్లాలోని ఆయకట్టును పూర్తిగా, నల్లగొండ జిల్లాలోని 4 లక్షల ఆయకట్టును కేసీఆర్ తొలగించిండు.


కృష్ణా బేసిన్‌లోని రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను తరలిస్తే కృష్ణా ట్రిబ్యునల్‌లో నీటి కేటాయింపుల సమస్య వస్తది అని సమర్థించుకుండు. ప్రాజెక్టుల నిర్మాణంతో ఉమ్మడి రాష్ట్రంలో 54 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తే ఎకరాకు రూ.93 వేలు ఖర్చు కాగా, కేసీఆర్ ధనదాహంతో 15 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చి ఎకరాకు రూ.11 లక్షలు ఖర్చు పెట్టిండు..' అని రేవంత్ ధ్వజమెత్తారు.

**ఏపీ సీఎంకు అభ్యంతరం ఎందుకు?**

'బనకచర్లతో వరద జలాలే తీసుకెళ్తామంటున్న ఏపీ సీఎంకు, మా నల్లగొండకు వరద, నికర జలాలు తీసుకెళ్తే అభ్యంతరం ఏమిటి? మా ప్రాజెక్టులన్నీ కట్టుకుంటే వరద ఉందా? లేదా? అనేది తేలుతుంది. కాళేశ్వరం ప్రాజెక్టు కూలింది కాబట్టి కింద మీకు వరద కనిపించవచ్చు..' అని ఏపీ సీఎం చంద్రబాబును ఉద్దేశించి సీఎం వ్యాఖ్యానించారు. కాగా మంత్రి శ్రీధర్‌బాబుకు మాజీమంత్రి హరీశ్‌రావు ఫోన్ చేసి ప్రజాభవన్‌లో సమావేశాల నిర్వహణపై అభ్యంతరం తెలపడంపై రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది గడీ కాదని అన్నారు.



# అమిత్ షా తెలంగాణ పర్యటన ఖరారు



ఈ కబురు : కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటన ఖరారైంది. ఈనెల 11న హైదరాబాద్‌లో జరిగే అధికార భాషా ఉత్సవంలో అమిత్ షా పాల్గొననున్నారు. అఖిల భారతీయ రాజ్‌భాషా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం.. హిందీతో పాటు భారతీయ భాషలను ప్రోత్సహించడానికి, పరిపాలనలో విదేశీ భాషల ప్రభావాన్ని తగ్గించడానికి ఉద్దేశించినది. అయితే ఈ కార్యక్రమం వివరాల గురించి ఇంకా అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.

**'రిటైర్మెంట్' తర్వాత.. అమిత్ షా ప్లాన్ ఇదేనా..?**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజా జీవనం నుంచి వైదొలిగిన అనంతరం భవిష్యత్ ప్రణాళికపై ఓ క్లారిటీ ఇచ్చారు. వేదాలు, ఉపనిషత్తులు చదవడంతోపాటు ప్రకృతి వ్యవసాయంపై దృష్టిపెడతానని చెప్పారు. గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల సహకార సంఘాల మహిళలతో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.''రిటైర్మెంట్ తర్వాత వేదాలు, ఉపనిషత్తులు చదవడంతోపాటు, ప్రకృతి వ్యవసాయానికే సమయాన్ని కేటాంచాలని నిర్ణయించుకున్నా. రసాయన ఎరువులతో పండించే పంటలతో వివిధ ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ప్రకృతి వ్యవసాయం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. శరీరాన్ని వ్యాధులకు దూరంగా ఉంచడంతోపాటు వ్యవసాయ ఉత్పాదకతను పెంచుతుంది'' అని అమిత్ షా పేర్కొన్నారు.

సహకార శాఖ మంత్రిగా తన ప్రయాణం ఎంతో అద్భుతంగా ఉందని అమిత్ షా పేర్కొన్నారు. ''హోంశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు ముఖ్యమైన శాఖ ఇచ్చారని అందరూ అన్నారు. కానీ, సహకారశాఖ మంత్రి బాధ్యతలు అప్పగించినప్పుడు మాత్రం.. హోంశాఖ కంటే పెద్ద శాఖ ఇచ్చారని నేను భావించా. ఎందుకంటే ఈ శాఖ దేశంలోని రైతులు, పేదలు, గ్రామాలు, పశుసంపద కోసం పనిచేస్తుంది'' అని కేంద్ర మంత్రి వివరించారు.

# రేపు మరోసారి యశోద ఆసుపత్రికి కేసీఆర్...

ఈ కబురు: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గత గురువారం అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొంది, అనంతరం వైద్యుల సూచనలతో డిశ్చార్జ్ అయిన సంగతి తెలిసిందే. కాగా గత శనివారం నుండి నంది నగర్ నివాసంలో విశ్రాంతి తీసుకుంటూ.. పార్టీ నేతలతో బిజీగా గడుపుతున్నారు కేసీఆర్. తనను పరామర్శించడానికి వచ్చిన పార్టీ సీనయర్లతో మాట్లాడుతూ.. ప్రజా సమస్యల మీద ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజలకు అందుబాటులో వుండాలని జిల్లాపార్టీ నేతలకు కేసీఆర్ సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా క్షేత్రస్థాయిలో కార్యకర్తలను ఎప్పటికప్పుడు సమాయత్తం చేయాలని అన్నారు. కాగా యశోద వైద్యుల సలహాలు సూచనల మేరకు గురువారం మరోసారి వైద్యపరీక్షలకు కేసీఆర్ హాజరు కానున్నారు.



# నీరు పల్లమెరుగు... అధికారులు నిర్లక్ష్యమెరుగు...




వరద ముంపుతో నిండిన అపార్టుమెంట్ల సెల్లార్లు (ఫైల్)

- మధీనగూడ వాసులకు శాపంగా మారిన అధికారుల అనాలోచిత పనులు
- ప్రతి వర్షా నికి నీట మునుగుతున్న రామకృష్ణ నగర్ కాలనీ
- వరద నీరు పారే వెసులుబాటు లేక స్థానికుల అవస్థలు

ఈకబురు, శేరిలింగంపల్లి : ''నీరు పల్లమెరుగు... ఎత్తుగా ఉండే ప్రాంతాల నుంచి నీళ్లు దిగువ పల్లపు ప్రాంతాలకు ప్రవహించడం జగమెరిగిన సత్యం... కానీ మన నిర్లక్ష్యపు అధికారులకు ఇవేవీ పట్టవు. అభివృద్ధి పనుల్లో భాగంగా కొత్తగా కాలనీల అంతర్గత రహదారులు నిర్మిస్తున్న అధికారులకు ముందుచూపు లేకపోవడంతో ప్రజలకు కొత్త కష్టాలు వస్తున్నాయి. కొత్తగా సీసీ రోడ్లు నిర్మిస్తున్న అధికారులు గతంలో ఉన్న వరద నీటి కాలువలను మూసివేస్తుండడంతో పక్కనే ఉన్న లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయి.''

కొత్తగా రహదారి నిర్మాణాలు చేపడుతున్న అధికారులు వరద నీరు వెళ్లే ఏర్పాట్లు చేయకపోవడం కాలనీ వాసులకు శాపంగా మారింది. చిన్న వర్షం పడిందంటే ఎగువ ప్రాంతం నుంచి భారీ ఎత్తున వస్తున్న వరద నీరు లోతట్టు ప్రాంతాలను ముంచుతుంది. హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మధీనగూడ రామకృష్ణ నగర్ కాలనీలో గతకొన్ని రోజుల క్రితం సర్కిల్ జిహెచ్ఎంసి అధికారులు అంతర్గత రహదారుల పునర్నిర్మాణం చేపట్టారు. అప్పటి వరకు గుంతలమయంగా ఉన్న రహదారుల ను సీసీ రోడ్లుగా మార్చిన అధికారులు పాత వరద నీటి కాలువలను మూసివేశారు. వర్షం పడితే వరద నీరు ఎటు వెళ్తుందనే ఆలోచన లేకుండా అధికారులు రహదారుల నిర్మాణం చేపట్టడంతో పక్కనే దిగువ ప్రాంతంలో ఉన్న ఓ వీధి మొత్తం ముంపుకు గురవుతుంది. మధీన గూడ గ్రామం, రామకృష్ణ నగర్ మార్కెట్ రోడ్డు, ప్రాణమ్ రోడ్డు, నైమిషా కమ్యూనిటీ, మదర్సా రోడ్ల నుంచి భారీగా వరద నీరు రామాలయం, పార్కు వీధుల్లోకి చేరుతుంది. దీని కారణంగా చిన్న వర్షం పడిందంటే ఈ వీధులు ముంపుకు గురవుతుండగా, ఇళ్లలోని సెల్లార్లు మునిగిపోతున్నాయి. ప్రధాన రహదారి నుంచి మదర్సా వెళ్లే దారి పొడవునా బాక్స్ డ్రైన్ ఉన్నా ఉపయోగం లేకుండా పోయింది. అంతర్గత రహదారుల వరద నీటిని బాక్స్ డ్రైన్ లోకి మళ్లించే పనులపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండడంతో స్థానిక ప్రజలు వరద ముంపుతో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజా ప్రతినిధులు, జిహెచ్ఎంసి అధికారులు స్పందించి వరద నీరు సాఫీగా పారే ఏర్పాట్లు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## విద్యార్థులకు ఒకపూట అన్నం పెట్టే పరిస్థితిలో కూడా లేరా?: ప్రభుత్వానికి హరీశ్‌రావు ప్రశ్న



ఈ కబురు,హైదరాబాద్: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం పెట్టలేని దుస్థితిలో ఉందని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. విద్యార్థుల కడుపునింపని సీఎం.. విజన్ 2047 గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని మండిపడ్డారు. "మధ్యాహ్న భోజనం బిల్లులు 3 నెలలుగా చెల్లించలేదు. మెనూ ప్రకారం పోషకాలతో కూడిన భోజనం అందించాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వ అలసత్వం వల్ల ఎక్కడా అమలు కావడం లేదు. విద్యార్థులకు ఒకపూట అన్నంపెట్టే పరిస్థితిలో కూడా లేరా? మంత్రి లేని అనాథగా విద్యాశాఖ ఇంకెన్నాళ్లు ఉండాలి? విద్యాశాఖ చూసేందుకు కాంగ్రెస్‌లో సమర్థమైన మంత్రి లేరా?" అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

## బసవతారక నగర్ లో ఉద్రిక్తత

» గుడిసెవాసులతో హిజ్రాల గొడవ

ఈకబురు, శేరిలింగంపల్లి : గత కొద్ది రోజులుగా గుడిసెవాసుల ఆందోళనతో అట్టుడుకుతున్న గచ్చిబౌలి బసవతారక నగర్ బుధవారం ఉద్రిక్తంగా మారింది. గత 20 ఏళ్లుగా నివాసముంటున్న తమను భయపెట్టి గుడిసెలు ఖాళీ చేయిస్తున్నారని బసవతారక నగర్ వాసులు ఆందోళన చేపడుతున్న విషయం తెలిసిందే. బుధవారం ఆందోళన చేపట్టిన గుడిసె వాసులతో హిజ్రాలు గొడవకు దిగడం ఉద్రిక్తతకు దారితీసింది. హిజ్రాలు తమపై దాడికి దిగారని.. మహిళలను కొట్టారని వాపోతూ గుడిసె వాసులు రహదారిని దిగ్బందించి ఆందోళన చేపట్టారు. దీనితో గౌలిదొడ్డి రహదారి వాహనాలతో స్తంభించింది. గుడిసె వాసుల మీదికి వచ్చిన పలువురు హిజ్రాలను స్థానికులు గదిలో బంధించారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో గచ్చిబౌలి పోలీసులు సంఘటనస్థలికి చేరుకొని గుడిసేవాసులను రహదారిపై నుంచి ఖాళీ చేయించారు. దాడి చేసేందుకు వచ్చిన హిజ్రాలను అదుపులోకి తీసుకున్న పోలీసులు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.



బసవతారక నగర్ వాసులతో మాట్లాడుతున్న మాదాపూర్ ఏసీపీ

## కీలక ప్రాజెక్టులకు పచ్చజెండా



ఈ కబురు, అమరావతి: రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడేనాటికి అసలు ప్రారంభించని, 25% లోపు పనులు పూర్తయిన ప్రాజెక్టులను నిలుపుదల చేస్తూ గతంలో తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం కొంత సడలించింది. అలా నిలిచిపోయిన ప్రాజెక్టుల్లో ప్రజలకు ఉపయోగపడేవాటిని తిరిగి చేపట్టాలని నిర్ణయించింది. జలవనరులశాఖ ఉన్నతాధికారులు, స్థానిక చీఫ్ ఇంజినీర్లు, ప్రజాప్రతినిధులు, ఆర్థికశాఖ సంయుక్తంగా కసరత్తు చేసి అలాంటి 71 పనులను తిరిగి చేపట్టేందుకు నిర్ణయించారు. ఇందులో ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లోని అనేక కీలక ప్రాజెక్టులు ఉన్నాయి. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి రెండు దశల్లోని నాలుగు ప్యాకేజీలు, మహేంద్రతనయ, రాయలసీమ ఎత్తిపోతల, వంశధార వరద కట్టల నిర్మాణం, తెన్నేటి విశ్వనాథం పెద్దేరు రిజర్వాయర్ ప్రాజెక్టు, ఉప్పుటేరుపై రెగ్యులేటర్, గోదావరి పెన్నా అనుసంధానం తొలిదశ పనులు, వరికపూడిశిల ఎత్తిపోతల, రాళ్లపాడు ప్రాజెక్టు అదనపు స్పిల్ వే నిర్మాణం, సోమశిల స్వర్ణముఖి లింకు కాలువ పథకం, వేదవతి ఎత్తిపోతల పథకం, రాజోలిబండ మళ్లింపు పథకం తదితరాలు ఉన్నాయి. ఈ పథకాలన్నింటికీ రూ.27,941.34 కోట్ల అంచనా విలువతో ఇప్పటికే పాలనామోదం ఇచ్చారు. ఈ ప్రాజెక్టులకు ఇంతవరకు రూ.1,350.17 కోట్ల పనులు చేసినట్లు గుర్తించారు. ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఈఐయూ) 202529 కాలానికి రూపొందించిన ర్యాంకుల్లో 6.9 స్కోర్ నమోదు చేసి, దేశంలో నాలుగో స్థానంలో నిలిచిందని మంత్రివర్గ సమావేశంలో చంద్రబాబు తెలిపారు. మరింత మెరుగైన పనితీరుతో రాబోయే రోజుల్లో రాష్ట్రం మొదటి స్థానానికి చేరుతుందని చెప్పారు. తిరిగి చేపట్టే 71 పనుల్లో కొన్ని ముఖ్యమైనవని.. శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టి మండలం చాప్రా వద్ద మహేంద్రతనయపై ప్రాజెక్టు. రిజర్వాయర్ నిర్మాణంతో పాటు కుడి, ఎడమ కాలువలు తవ్వి 24,600 ఎకరాల ఆయకట్టుకు నీళ్లు అందించాలి. రూ.852.44 కోట్ల అంచనా వ్యయంతో 2022లోనే పాలనామోదం ఇచ్చారు. ఈ ప్రాజెక్టులో ఇంతవరకు 6.79% పని మాత్రమే చేయడంతో కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత తొలుత నిలిపివేశారు. ఇప్పుడు ప్రాధాన్యం రీత్యా మళ్లీ పనులు చేపట్టేందుకు అనుమతి లభించింది.వంశధార వరద కట్టల పటిష్ఠం ప్యాకేజీ 1 (రూ.316.50 కోట్లు) ప్యాకేజీ2 (రూ.193.60 కోట్లు) పనుల్లో మిగిలిపోయిన వాటికి అనుమతి. ప్రస్తుతం ఈ రెండు ప్యాకేజీల్లో 6.5% పనులే అయ్యాయి.ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు తొలిదశ, రెండుదశల్లో మొత్తం నాలుగు ప్యాకేజీలు (రూ.9,236 కోట్లు). ఇంతవరకు 2% లోపు పనులే చేశారు.గోదావరిపెన్నా అనుసంధానం తొలిదశ పనులు (రూ.6,020.15 కోట్లు). మొత్తం 20% పనులు అయ్యాయి.గుంటూరు ఛానల్ 47వ కి.మీ. నుంచి 76.400 కి.మీ. వరకు విస్తరించడంతో పాటు మధ్యలో 4 చోట్ల ఎత్తిపోసేలా పనులు (రూ.274.53 కోట్లు)వరికపూడిశిల ఎత్తిపోతల పథకం. వరిపూడి వాగు నుంచి నీటిని ఎత్తిపోసి 24,900 ఎకరాలకు నీటిని అందించేలా పథకం కొనసాగింపు (రూ.340.26 కోట్లు). .గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని నల్లమడ డ్రెయిన్ పనులు 2.900 కి.మీ. నుంచి 39.690 కి.మీ. వరకు ఆధునికీకరించడం. రూ.180.60 కోట్ల అంచనా వ్యయం.

రాళ్లపాడు మధ్యతరహా ప్రాజెక్టులో అదనపు స్పిల్ వే నిర్మాణం రూ.13 లక్షల వ్యయంనాగార్జునసాగర్ జవహర్‌లాల్ కాలువలోని బుగ్గవాగు బ్యాలెన్సింగ్ జలాశయంలో అవుట్‌ఫాల్ రెగ్యులేటర్, ఇతర మరమ్మతులకు రూ.39.54 కోట్లుహంద్రీనీవా రెండోదశలో భాగంగా పుంగనూరు బ్రాంచి కాలువ వెడల్పు పనులు. రూ.1,925 కోట్ల అంచనా వ్యయం. కర్నూలు జిల్లా హాలహర్వి మండలం గుల్యం వద్ద వేదవతి ఎత్తిపోతల పథకం. 80వేల ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం రూ.1,942.80 కోట్ల అంచనా వ్యయం. ఇంతవరకు 6.61% పనులు అయ్యాయి. రాయలసీమ ఎత్తిపోతల పథకం. శ్రీశైలం ఫోర్‌షోర్ నుంచి 3 టీఎంసీల నీరు శ్రీశైలం కుడి కాలువకు మళ్లించేలా నిర్మాణం. రూ.3,825 కోట్ల అంచనా వ్యయం.హంద్రీనీవా తొలిదశలో కాలువ వెడల్పు పనుల్లో మిగులు పనులు చేపట్టేందుకు అనుమతి. రూ.6,182 కోట్ల అంచనా వ్యయం.

గండికోట చిత్రావతి బ్యాలెన్సింగ్ జలాశయాల, గండికోట పైడిపాలెం ఎత్తిపోతల పథకాల ఆధునికీకరణ రూ.3,556.76 కోట్ల అంచనా వ్యయం కుందూ ఎత్తిపోతల పథకం. రూ.564.60 కోట్ల అంచనా వ్యయం. ఇంతవరకు 1% పనులూ చేయలేదు.విశాఖ జిల్లా తెన్నేటి విశ్వనాథం పెద్దేరు రిజర్వాయర్ ప్రాజెక్టులో కాలువ వ్యవస్థ ఆధునికీకరణ పనులు (రూ.84.40 కోట్లు). ఇంతవరకు 2.45% పనులే అయ్యాయి. పనులు చేసేందుకు మళ్లీ అనుమతులు.ఉప్పుటేరుపై 10.56 కి.మీ. వద్ద రెగ్యులేటర్ నిర్మాణం (రూ.87 కోట్లు), 57.950 కి.మీ. వద్ద రెగ్యులేటర్, వంతెన సంయుక్త నిర్మాణం (రూ.188.40 కోట్లు) 1.40 కి.మీ. వద్ద ఉప్పుటేరుపై రెగ్యులేటర్ కం వంతెన (రూ.136.60 కోట్లు) పనులకు అనుమతి. ఈ పనులు అసలు ఇంతవరకు ప్రారంభించనే లేదు. గాలేరు నగరి సుజల స్రవంతి రెండోదశలో భాగంగా సోమశిల స్వర్ణముఖి లింకు కాలువ పథకం మేర్లపాక చెరువు నుంచి మల్లెమడుగు వరకు పనులు. రూ.292.66 కోట్ల అంచనా వ్యయం. ఇంతవరకు 12.22% పనులు పూర్తయ్యాయి.కర్నూలు జిల్లా కోస్గి మండలం బాత్ర బొమ్మలాపురం వద్ద రాజోలిబండ మళ్లింపు పథకం చేపట్టాలి. ఆర్డీఎస్ కుడికాలువను తవ్వి నాలుగు జలాశయాల నిర్మాణం, ఎత్తిపోతల పంపుహౌస్‌ల నిర్మాణం చేపట్టి నీటిని తరలించాలి. రూ.1,985.423 కోట్ల అంచనా వ్యయం.

## డబుల్ ఇంజిన్ సర్కార్ ఉన్న గుజరాత్, బిహార్‌లో వంతెనలు కూలుతున్నాయి: కేటీఆర్ ప్రాణాలను కాపాడిందని!



ఈ కబురు,హైదరాబాద్: గుజరాత్‌లో వంతెన కూలిన ఘటనపై 'ఎక్స్' వేదికగా భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. "డబుల్ ఇంజిన్ గుజరాత్ నమూనాకు మరో అద్భుతమైన ఉదాహరణ. మోర్బీ వంతెన కూలి 140 మందికిపైగా మరణించిన తర్వాత ఇది మరో షాక్. డబుల్ ఇంజిన్ సర్కార్ ఉన్న గుజరాత్, బిహార్‌లో తరచూ వంతెనలు కూలుతున్నాయి. ఎన్డీఎస్ఏ లేదా వేరే సంస్థలు విచారణ చేస్తాయని భావిస్తున్నా. ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నా" అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

గుజరాత్‌లోని పద్రా వద్ద మహిసాగర్ నదిపై 'గంభీర' వంతెన కూలిన ప్రమాదంలో నాలుగు వాహనాలు నదిలో పడిపోయాయి. నదిలో పడినవారిలో కొందరిని సహాయక బృందాలు కాపాడాయి. గల్లంతైన మరికొందరి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## చైనా ప్రాజెక్టు ఓ 'వాటర్ బాంబు'.. అరుణాచల్ సీఎం ఆందోళన

ఈ కబురు:చైనా నిర్మించ తలపెట్టిన భారీ జల విద్యుత్ ప్రాజెక్టుపై మన సరిహద్దు రాష్ట్రాల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ మరోసారి ఇదే అంశంపై స్పందించారు. ఆ మెగా డ్యామ్ ఒక వాటర్ బాంబ్ అని, అస్తిత్వానికి ముప్పు అని వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఓ వార్తా సంస్థతో మాట్లాడారు. "సమస్య ఏమిటంటే చైనాను విశ్వసించలేం. వారు ఏం చేస్తారో తెలియదు. చైనా నుంచి వచ్చే సైనికపరమైన ముప్పును పక్కనపెడితే.. ఇది అన్నింటికంటే పెద్ద సమస్య అని నాకు అనిపిస్తోంది. ఇది అస్తిత్వ ముప్పును కలిగిస్తుంది. ఈ డ్యామ్‌ను చైనా వాటర్ బాంబ్‌గా కూడా ఉపయోగించవచ్చు. నీటి పంపకాల ఒప్పందాలపై చైనా సంతకాలు చేసి ఉంటే.. ఈ ప్రాజెక్టు ఒక వరం. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, బంగ్లాదేశ్‌లో వేసవి వరదలను నిరోధించే అవకాశం ఉంటుంది. కానీ ఆ దేశం ఎలాంటి సంతకాలు చేయలేదు. ఆ డ్యామ్ నిర్మిస్తే.. వారు ఒక్కసారిగా నీటిని విడుదల చేయొచ్చు. దాంతో సియాంగ్ ప్రాంతమంతా ధ్వంసమవుతుంది. ఆ డ్యామ్ పూర్తయితే మన సియాంగ్, బ్రహ్మపుత్ర నదులు ఎండిపోవచ్చు. అసలు ఆ దేశం ఈ ప్రాజెక్టు గురించి ఎలాంటి సమాచారం పంచుకోవడం లేదు'' అని సీఎం పేర్కొన్నారు.నది అరుణాచల్‌ప్రదేశ్‌లోకి ప్రవేశించేందుకు మలుపు తిరిగే ప్రదేశంలో నదిపై నిర్మించనున్న ఈ ప్రాజెక్టుపై దిగువ పరీవాహక దేశాలైన భారత్, బంగ్లాదేశ్‌లు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. భూమిపై ఇప్పటి వరకూ నిర్మితమైన ప్రాజెక్టులన్నిటి కంటే పెద్దదైన దీని నిర్మాణ వ్యయం 137 బిలియన్ డాలర్లుగా ఉంది. భారత చైనాల మధ్య కుదిరిన ఒక ఒప్పందం ప్రకారం ఎగువనున్న చైనా బ్రహ్మపుత్ర జలసంబంధ (హైడ్రలాజికల్) సమాచారాన్ని దిగువనున్న భారత్‌తో పంచుకోవాల్సి ఉంది. కానీ, ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగిన దరిమిలా చైనా ఆ సమాచారాన్ని భారత్‌తో పంచుకోవడంలేదు. బ్రహ్మపుత్ర నదీ జలాలపై తొలిసారిగా 2002లో ఇరుదేశాల మధ్య ఒప్పందం కుదిరింది. ఆ తర్వాత 2008, 2013, 2018లో నాటి పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేశారు. చివరిసారిగా కుదిరిన ఒప్పందం 2023తో ముగిసింది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఆ తర్వాత కొత్త ఒప్పందం కుదరలేదు.

ఈ తరుణంలో ప్రాజెక్టు నిర్మాణానికి చైనా సిద్ధమవడం భారత్‌ను కలవరపెడుతోంది. ఒక వేళ చైనా ప్రతిపాదిత ప్రాజెక్టును పూర్తి చేస్తే భారత్‌కు అపార నష్టం కలిగే అవకాశముంది. ఎండాకాలంలో బ్రహ్మపుత్ర నీటిని మళ్లించేందుకు బీజింగ్‌కు అవకాశం ఏర్పడుతుంది. దీంతో అస్సాం, అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. మరోవైపు వర్షాకాలంలో బ్రహ్మపుత్ర నదికి భారీగా వరద ఉంటుంది. ఒకేసారి పెద్దమొత్తంలో నీటిని విడుదల చేస్తే.. దిగువనున్న ప్రాంతాలు ముంపునకు గురవుతాయి. చైనా నిర్మించదలచుకున్న ప్రాజెక్టు భారత్‌చైనా సరిహద్దుకు కేవలం 30 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. అందువల్ల రక్షణ పరంగానూ భారత్‌కు సమస్యలు పొంచి ఉన్నాయి. ఒక వేళ యుద్ధ పరిస్థితులు తలెత్తితే ఈ ప్రాజెక్టులో నిల్వ చేసిన నీటిని చైనా 'వాటర్ బాంబ్'గా (ఒకేసారి విడుదలచేసిన దిగువ ప్రాంతాలను ముంచివేయడం) ప్రయోగించే ప్రమాదం ఉంది.



## యాపిల్ సీవోవోగా భారతీయ మూలాలున్న సబిహ్ ఖాన్..

# టిమ్ కుక్ చేతికి డిజైనింగ్ బృందం..!

**టెక్ దిగ్గజం యాపిల్ నాయకత్వ బాధ్యతల్లో కీలక మార్పులు చేసింది. భారతీయ మూలాలున్న వ్యక్తికి ముఖ్య బాధ్యతలు అప్పగించింది. చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ జెఫ్ విలియమ్స్ కంపెనీని వీడనుండటంతో.. సీఈవో టిమ్ కుక్ అదనపు భారం స్వీకరించనున్నారు. విలియమ్స్ సీవోవో బాధ్యతలను యాపిల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సబిహ్ ఖాన్‌కు ఈనెల చివర్లో అప్పగించనున్నారు. ఈ క్రమంలో డిజైనింగ్ టీమ్ బాధ్యతలను నేరుగా టిమ్‌కుక్ స్వీకరించనున్నారు. ఈ విషయాన్ని టెక్ పత్రిక ది వెర్జ్ వెల్లడించింది. ప్రస్తుతానికి ఈ బృందం విలియమ్స్‌కు నేరుగా రిపోర్టు చేస్తోంది.**



**మొరాదాబాద్ నుంచి అమెరికాకు..**

ఇక విలియమ్స్ స్థానంలో బాధ్యతలు స్వీకరించనున్న సబిహ్ ఖాన్‌కు సంస్థలో 30 ఏళ్ల అనుభవం ఉంది. గత ఆరేళ్లుగా యాపిల్ గ్లోబెల్ సప్లై చైన్ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. ఉత్పత్తి కార్యకలాపాలనూ పర్యవేక్షిస్తున్నారు. ఖాన్ మూలాలు భారత్‌లో ఉన్నాయి. ఆయన ఉత్తర ప్రదేశ్ మొరాదాబాద్ జిల్లాలో 1966వ సంవత్సరంలో జన్మించారు. అక్కడే ఫిఫ్త్ గ్రేడ్ వరకు చదువుకున్నారు. ఆ తర్వాత ఆయన కుటుంబం సింగపూర్‌కు వలస వెళ్లింది. అక్కడే పాఠశాల విద్యాభ్యాసం ముగించి.. అమెరికాకు వెళ్లారు. ఎకనామిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ పూర్తి చేశారు. ఇక మెకానికల్ ఇంజినీరింగ్‌లో మాస్టర్స్ పట్టా అందుకొన్నారు. 1995లో ఆయన యాపిల్ ప్రొక్యూర్‌మెంట్ గ్రూప్‌లో పనిచేశారు. అంతకుముందు జీఈ ప్లాస్టిక్స్‌లో డెవలప్‌మెంట్ ఇంజినీర్, అకౌంట్ టెక్నికల్ లీడర్‌గా విధులు నిర్వహించారు.

ఖాన్‌కు ప్రమోషన్‌పై సీఈవో టిమ్ కుక్ మాట్లాడుతూ "యాపిల్ పంపిణీ వ్యవస్థలను పర్యవేక్షిస్తూనే.. అత్యాధునిక ఉత్పాదక విధానాలకు సంబంధించి కీలక టెక్నాలజీల్లో సంస్థకు మార్గదర్శకత్వం చేశారు. అమెరికాలో యాపిల్ కంపెనీ మ్యానిఫ్యాక్చరింగ్ విస్తరణలో ఆయన కృషి ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతున్న సవాళ్లను యాపిల్ చురుగ్గా ఎదుర్కొనేలా సిద్ధం చేశారు" అని పేర్కొన్నారు.

**కీలక సమయంలో రంగంలోకి సీఈవో..**

ప్రస్తుతం యాపిల్ తన సాఫ్ట్‌వేర్ డిజైన్‌లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేందుకు వీలుగా లిక్విడ్ గ్లాస్ డిజైన్‌ను సిద్ధం చేస్తోంది. వీటిని ఐఫోన్, ఐపాడ్, మ్యాక్ సహా ఇతర పరికరాల్లో వాడనుంది. 'లిక్విడ్ గ్లాస్' డిజైన్‌తో ఇంటర్‌ఫేస్‌లో పలు మార్పులు రానున్నాయి. బటన్లు, మెనూ, యాప్ ఐకాన్స్, విడ్జెట్ల మార్పుతో స్క్రీన్‌కు కొత్త లుక్ రానుంది. కంపెనీ చరిత్రలో ఇది విస్తృతమైన డిజైన్ అప్‌డేట్‌గా యాపిల్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే.

ఈ ఏడాది విలియమ్స్ సీవోవో పదవి నుంచి వైదొలగినా.. సీఈవో టిమ్ కుక్‌తో కలిసి కొంతకాలం పనిచేయనున్నారు. దీంతోపాటు డిజైన్ టీమ్, యాపిల్ వాచ్, కంపెనీ హెల్త్ ఇనీషియేటివ్‌ను పర్యవేక్షించనున్నారు. కానీ, డిజైన్ టీమ్ మాత్రం టిమ్ కుక్‌కు రిపోర్టింగ్ చేయనుంది.

"జెఫ్‌తో కలిసి సుదీర్ఘకాలం పనిచేశాను. అతడు లేకుండా నేడు యాపిల్ ఇలా ఉండేది కాదు. ఆయన ప్రపంచంలోనే అత్యంత గౌరవప్రదమైన పంపిణీ వ్యవస్థను సృష్టించారు. యాపిల్ వాచ్ లాంచింగ్..దాని డెవలప్‌మెంట్ పర్యవేక్షించారు. ఇక యాపిల్ హెల్త్ వ్యూహాన్ని రూపొందించారు. అద్భుతమైన దార్శనికతతో మా డిజైనర్స్ బృందానికి నాయకత్వం వహించారు" అని సీఈవో టిమ్ కుక్ పేర్కొన్నారు. ఇక జెఫ్ విలియమ్స్ మాట్లాడుతూ.. వచ్చే ఏడాది ప్రారంభం నుంచి తన మిత్రులు, కుటుంబంతో అధిక సమయం గడిపేలా ప్లాన్ చేసుకొన్నట్లు చెప్పారు.

విలియమ్స్ యాపిల్‌లో 27 ఏళ్లుగా పని చేస్తున్నారు. ఈ పరిశ్రమలో ఆయనకు 40 ఏళ్ల అనుభవం ఉంది. ఐపాడ్, ఐఫోన్, యాపిల్ వాచ్ లాంచింగ్‌లో కీలక పాత్ర పోషించారు.




# ఈపీఎఫ్‌వో ఈఎల్ఐ స్కీమ్‌కు పటిష్ట వ్యవస్థ

ఉపాధి కల్పన లక్ష్యాల్లో భాగంగా ప్రకటించిన రూ.1.07 లక్షల కోట్ల ఉద్యోగాల ఆధారిత ప్రోత్సాహక (ఈఎల్ఐ) స్కీమ్ అమలు కోసం డిజిటల్ సాధనాలతో పటిష్టమైన వ్యవస్థను కార్మిక శాఖ రూపొందించింది. ఉద్యోగుల భవిష్య నిధి ఈపీఎఫ్‌వో నిర్వహించే సామాజిక భద్రత స్కీముల ద్వారా దీన్ని అమలు చేయనుంది. ఇటు ఉద్యోగులు, అటు సంస్థలకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఈఎల్ఐ స్కీమును తీర్చిదిద్దినట్లు కార్మిక శాఖ మన్‌సుఖ్ మాండవీయ తెలిపారు.

ప్రయోజనాలను నేరుగా ఖాతాలకు బదిలీ చేసే విధంగా ఇది ఉంటుందని వివరించారు. ఆత్మ నిర్భర్ భారత్ రోజ్‌గార్ యోజన (ఏబీఆర్‌వై) అమల్లో అవినీతి, ఫేక్ క్లెయిమ్‌ల ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో, మళ్లీ అలాంటి ఉదంతాలు చోటు చేసుకోకుండా ఈ స్కీమును పటిష్టంగా తీర్చిదిద్దినట్లు మంత్రి పేర్కొన్నారు. తయారీ రంగంపై ప్రత్యేక దృష్టితో, వివిధ రంగాల్లో ఉద్యోగాల కల్పన, ఉద్యోగయోగ్యత, సామాజిక భద్రతను పెంపొందించడం ఈఎల్ఐ స్కీము ప్రధాన ఉద్దేశం. దీనితో వచ్చే రెండేళ్లలో 3.5 కోట్లకు ఉద్యోగాల కల్పనను ప్రోత్సహించాలన్నది ప్రభుత్వ లక్ష్యం.

తొలిసారి ఉద్యోగంలో చేరిన వారికి ఒక నెల వేతనం (రూ.15,000 వరకు) ఈ స్కీము కింద లభిస్తుంది. అదనంగా ఉద్యోగాలను కల్పించనందుకు అటు వ్యాపార సంస్థలకు రెండేళ్ల పాటు ప్రోత్సాహకాలు లభిస్తాయి. తయారీ రంగానికి మరో రెండేళ్లు అదనంగా ప్రయోజనాలు అందుతాయి. 2025 ఆగస్టు 1 నుంచి 2027 జూలై 31 వరకు కల్పించే ఉద్యోగాలకు ఈ పథకం వర్తిస్తుంది.

# శాంసంగ్ జడ్ ఫోల్డ్ 7, గెలాక్సీ జడ్ ఫ్లిప్ 7 వచ్చేశాయ్

దక్షిణ కొరియాకు చెందిన శాంసంగ్ సంస్థ గెలాక్సీ జడ్ ఫోల్డ్ 7, జడ్ ఫ్లిప్ 7 పేరిట రెండు స్మార్ట్‌ఫోన్లను లాంచ్ చేసింది. అదేవిధంగా గెలాక్సీ జడ్ ఫ్లిప్‌లో 7 ఎఫ్ఈ మోడల్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. గెలాక్సీ అన్‌ప్యాక్డ్ ఈవెంట్‌లో వీటిని ఆవిష్కరించింది. గతేడాది తీసుకొచ్చిన జడ్ ఫోల్డ్ 6, జడ్ ఫ్లిప్ 6కు కొనసాగింపుగా ఈ ఫోన్లను విడుదల చేసింది. ఈసారి మరింత స్లిమ్ డిజైన్‌తో ఆకర్షణీయంగా వీటిని తీసుకురావడం విశేషం. మార్కెట్‌లో వీటి విక్రయాలకు సంబంధించిన వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

**శాంసంగ్ జడ్ ఫోల్డ్ 7 వివరాలు**

శాంసంగ్ జడ్ ఫోల్డ్ 7 8 అంగుళాల QXGA+ డైనమిక్ అమోలెడ్ 2ఎక్స్ ఇన్ఫినిటీ ఫ్లెక్స్ ఇన్నర్ డిస్‌ప్లే ఉంది. 120Hz అడాప్టివ్ రిఫ్రెష్ రేటుతో వస్తోంది.

ఈ ఫోన్‌ను క్లోజ్ చేసినప్పుడు 6.5 అంగుళాల ఫుల్ హెచ్‌డీ+ డైనమిక్ అమోలెడ్ 2ఎక్స్ కవర్ డిస్‌ప్లే ఉంటుంది. ఇది కూడా 120 Hz అడాప్టివ్ రిఫ్రెష్ రేటుతో వస్తోంది.

వర్ డిస్‌ప్లేకు కార్నింగ్ గొరిల్లా గ్లాస్ సిరామిక్ 2 ప్రొటెక్షన్ ఇవ్వగా.. వెనుకవైపు బాడీకి కార్నింగ్ గొరిల్లా విక్టస్ 2 ప్రొటెక్షన్ ఉంది. ఔటాఫ్‌ది బాక్స్ ఆండ్రాయిడ్ 16తో కూడిన వన్‌యూఐ 8తో పనిచేస్తుంది.

ఈ ఫోన్‌లో స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్ అమర్చారు. జెమినీ లైవ్, ఏఐ రిజల్ట్ వ్యూ, సర్కిల్ టు సెర్చ్, డ్రాయింగ్ అసిస్ట్, రైటింగ్ అసిస్ట్ వంటి ఏఐ ఫీచర్లు ఉన్నాయి.

వెనుక వైపు 200 ఎంపీ ప్రధాన కెమెరా ఇచ్చారు. 12 ఎంపీ అల్ట్రావైడ్ యాంగిల్ కెమెరా, 10 ఎంపీ టెలిఫొటో లెన్స్ ఉన్నాయి. సెల్ఫీల కోసం 10 ఎంపీ కెమెరా ఇచ్చారు. ఇన్నర్ స్క్రీన్‌లోనూ మరో 10 ఎంపీ కెమెరా ఉంటుంది.




256 జీబీ, 512జీబీ, 1టీబీ స్టోరేజీ ఆప్షన్లతో లభిస్తోంది. ఇందులో 4,400 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది. ఇది 25W ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. వైర్‌లెస్ ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయం కూడా ఉంది.




ఈ ఫోన్ అన్‌ఫోల్డ్ చేసినప్పుడు 4.2 ఎంఎం మందం, ఫోల్డ్ చేసినప్పుడు 8.9 ఎంఎం మందం ఉంటుంది. బరువు 215 గ్రాములు.

బ్లూ షాడో, జెట్‌బ్లాక్, సిల్వర్ షాడో రంగుల్లో లభ్యమవుతుంది

ధర: 12జీబీ+256జీబీ రూ.1,74,999, 12జీబీ+512జీబీ రూ.1,86,999, 16జీబీ+1 టీబీ రూ.2,10,999.

**జడ్ ఫ్లిప్ 7 వివరాలు**

శాంసంగ్ గెలాక్సీ జడ్ ఫ్లిప్ 7 స్మార్ట్‌ఫోన్ 6.9 అంగుళాల ఫుల్ హెచ్‌డీ ప్లస్ డైనమిక్ అమోలెడ్ 2 ఎక్స్ మెయిన్ ఫోల్డబుల్ డిస్‌ప్లేతో వస్తోంది. 4.1 అంగుళాల సూపర్ అమోలెడ్ కవర్ స్క్రీన్ ఇచ్చారు. రెండు ప్యానెల్స్ 120Hz రిఫ్రెష్ రేటుకు సపోర్ట్ చేస్తాయి. ఇందులోని బయటి ప్యానెల్ కార్నింగ్ గొరిల్లా గ్లాస్ విక్టస్ 2 ప్రొటెక్షన్‌తో వస్తోంది.

ఇందులో శాంసంగ్ తన సొంత ప్రాసెసర్ ఎగ్జినోస్ 2500ను అమర్చారు. ఇది కూడా ఆండ్రాయిడ్ 16తో కూడిన వన్‌యూఐ 8తో పనిచేస్తుంది.

గెలాక్సీ జడ్ ఫ్లిప్7లో 50 ఎంపీ ప్రధాన కెమెరా, 12 ఎంపీ అల్ట్రా వైడ్ యాంగిల్ కెమెరా ఇచ్చారు. 10 ఎంపీ సెల్ఫీ కెమెరా ఉంది.

ఏఐ ఇమేజింగ్, ఎడిటింగ్ టూల్స్ ఇందులో ఉన్నాయి. ట్రాన్స్‌స్క్రిప్ట్ అసిస్ట్, నోట్ అసిస్ట్, కాల్ అసిస్ట్, లైవ్ ట్రాన్సలేషన్ వంటి ఏఐ ఫీచర్లు ఉన్నాయి.

ఇందులో 4,300 ఎంఏహెచ్ బ్యాటరీ ఇచ్చారు.

ఆర్మర్ అల్యూమినియం ఫ్రేమ్‌తో వస్తోంది.

బ్లూ షాడో, కోరల్ రెడ్, జెట్‌బ్లాక్, మింట్ రంగుల్లో అందుబాటులోకి తెచ్చారు.

ధర: 12జీబీ+256జీబీ రూ.1,09,999, 12జీబీ+512జీబీ రూ.1,21,999.

**గెలాక్సీ జడ్ ఫ్లిప్ 7 ఎఫ్ఈ**

ఈ ఫోన్‌లో 6.7 అంగుళాల డైనమిక్ అమోలెడ్ 2ఎక్స్ మెయిన్ స్క్రీన్ ఇచ్చారు. దీంతోపాటు 3.4 అంగుళాల సూపర్ అమోలెడ్ కవర్ డిస్‌ప్లే ఉంది.

ఎగ్జినోస్ 2400 చిప్‌సెట్‌తో వస్తోంది.

ఈ ఫోన్‌లో 50 ఎంపీ ప్రధాన కెమెరా, 12 ఎంపీ అల్ట్రావైడ్ యాంగిల్ కెమెరా అమర్చారు.

సెల్ఫీలు, వీడియో కాల్స్ కోసం 10 ఎంపీ కెమెరా ఇన్నర్ స్క్రీన్‌లో ఇచ్చారు.

4500 ఎంఏహెచ్ బ్యాటరీతో 25 వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్ చేస్తుంది.

ఈ ఫోన్‌కి సంబంధించిన ధరల వివరాలు తెలియాల్సి ఉంది.





## మస్క్‌కు బిగ్ షాక్.. 'ఎక్స్' సీఈవో పదవికి

# లిండా యాకరినో రాజీనామా

ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ 'ఎక్స్' సీఈవో పదవి నుంచి లిండా యాకరినో వైదొలిగారు. 2023 మే నుంచి రెండేళ్లకు పైగా ఈ పదవిలో కొనసాగిన ఆమె బుధవారం రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆమె 'ఎక్స్' ఖాతాలో పోస్టు పెట్టారు. బిలియనీర్ ఎలాన్ మస్క్ చేతుల్లోకి 'ఎక్స్' (అంతకముందు ట్విటర్) వెళ్లిన తర్వాత తొలి సీఈవోగా లిండానే కావడం తెలిసే ఉంటుంది.

తన రాజీనామా విషయాన్ని స్వయంగా లిండా యాకరినో ఎక్స్‌వేదికగా ప్రకటించారు. మే 2023 నుంచి జూలై 2025 వరకు ఆమె సీఈవోగా కొనసాగారు. ఇది నా జీవితంలో ఒక అద్భుతమైన ప్రయాణం. 'ఎక్స్' బృందంతో కలిసి సాధించిన విజయాలు చరిత్రలో నిలిచిపోతాయి. ఇప్పుడు 'xAI'తో కలిసి సంస్థ కొత్త అధ్యాయంలోకి అడుగుపెడుతోంది అని ఆమె పేర్కొన్నారు.

xAI అనేది ఎలాన్ మస్క్ ప్రారంభించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంస్థ. ఇది Grok(గ్రోక్) అనే చాట్‌బాట్‌ను అభివృద్ధి చేసింది. అయితే లిండా రాజీనామా సమయంలో Grokపై వివాదాస్పద వ్యాఖ్యలు వెలుగులోకి వచ్చాయి. కానీ ఆమె రాజీనామా వాటికి సంబంధం లేదని సమాచారం. ఇక ఎక్స్ కొత్త తదుపరి సీఈవో ఎవరనేదానిపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. ఎలాన్ మస్క్ తాత్కాలికంగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

## FD కంటే అధికంగా.. ఆర్‌బీఐ

# గ్యారెంటీతో 8%పైగా వడ్డీ!

ఆర్‌బీఐ రెపోరేటును తగ్గించడంతో దాదాపు అన్ని బ్యాంకులూ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను తగ్గించాయి. దీంతో అధిక వడ్డీనిచ్చే ప్రత్యామ్నాయ పెట్టుబడి మార్గాల కోసం చాలా మంది చూస్తున్నారు. అధిక ప్రతిఫలం ఉన్న చోట రిస్క్ కూడా పొంచి ఉంటుంది. అలా రిస్క్ వద్దనుకునే వారికి మరో స్కీమ్ అందుబాటులో ఉంది. అదే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) ప్రవేశ పెట్టిన ఫ్లోటింగ్ రేట్ సేవింగ్స్ బాండ్స్, 2020. ఈ బాండ్లపై అధిక వడ్డీతో పాటు ఆర్‌బీఐ సార్వభౌమ గ్యారెంటీ కూడా లభిస్తుంది. మన డబ్బుకు పూర్తి భద్రత, దీర్ఘకాలంలో మంచి రాబడి లభిస్తుంది.

**రైళ్లలో 3E, EC, EV క్లాసుల గురించి తెలుసా? మొత్తం ఎన్ని ఉన్నాయ్?**

ఫ్లోటింగ్ రేట్ సేవింగ్స్ బాండ్లలో వడ్డీ రేటు ఎల్లప్పుడూ ఒకే విధంగా ఉండదు. ఆరు నెలలకోసారి మారుతూ ఉంటుంది. చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో ఒకటైన నేషనల్ సేవింగ్స్ స్కీమ్ (NSC)తో ఈ వడ్డీ రేట్లు ముడిపడి ఉంటాయి. NSC వడ్డీ రేటును పెంచితే ఈ బాండ్ల రేటు కూడా పెరుగుతుంది. అలాగే NSC వడ్డీ రేటు తగ్గితే ఈ బాండ్లపై వడ్డీ కూడా తగ్గుతుంది. ఎన్ఎస్‌సీ అందించే వడ్డీ రేటు కన్నా 0.35 శాతం ఎక్కువ రేటు ఈ బాండ్లపై లభిస్తుంది. 2025 జులై డిసెంబర్ అర్ధ వార్షికానికి 8.05 శాతంగా వడ్డీ రేటును ఆర్‌బీఐ జులై 1న ఖరారు చేసింది. నేషనల్ సేవింగ్స్ స్కీమ్ 7.7 శాతం వడ్డీ రేటు లభిస్తుండగా.. ఆర్‌బీఐ బాండ్లపై 8.05 శాతం వడ్డీ అందుతుంది. ఏడాదికి రెండు సార్లు (జనవరి 1, జులై 1) వడ్డీ మొత్తం మీ ఖాతాలో జమ అవుతుంది.

**దీర్ఘకాల అవసరాలకు..**

ఆర్‌బీఐ ప్రవేశ పెట్టిన ఈ ఫ్లోటింగ్ రేట్ సేవింగ్స్ బాండ్ కాలావధి ఏడేళ్లు. ఈ బాండ్లలో ముందస్తు



ఉపసంహరణకు అవకాశం ఉండదు.సీనియర్ సిటిజన్లు మాత్రం కనీస లాక్ ఇన్ పీరియడ్ తర్వాత పెనాల్టీతో ముందుగానే డబ్బును విత్‌డ్రా చేసుకోవచ్చు. 6070 మధ్య వయసున్న వారికి ఆరేళ్లు, 7080 మధ్య వయసున్న వారికి ఐదేళ్లు, 80 ఏళ్లు దాటిన వారికి నాలుగేళ్ల లాక్ ఇన్ పీరియడ్ ఉంటుంది.కనిష్ఠంగా వెయ్యి రూపాయలతో ఈ బాండ్లను కొనుగోలు చేయొచ్చు. గరిష్ఠ పరిమితి లేదు. వడ్డీ రేట్లు పెరగొచ్చు. తగ్గొచ్చు. కాబట్టి భవిష్యత్‌లో తగ్గితే రాబడిపై ప్రభావం ఉంటుందని గుర్తుంచుకోవాలి.ఈ బాండ్లపై వచ్చే వడ్డీపై పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఈ బాండ్లపై రుణ సదుపాయం లేదు. వీటిని ఇతరులకు బదిలీ చేసుకోవడమూ కుదరదు.ఎక్కువ వడ్డీ ఇచ్చే పథకం అయినా ఏడేళ్ల పాటు డబ్బుతో అవసరం లేదనుకున్న వారు మాత్రమే ఇందులో పెట్టుబడి పెట్టడం మంచిది.ఫిక్స్‌డ్ డిపాజిట్ల ప్రత్యామ్నాయం కోసం ఎదురు చూస్తున్న వారికి ఇది ఉపయోగపడుతుంది. తక్కువ పన్ను పరిధిలో ఉండి, రిస్క్ లేకుండా పెట్టుబడి చేయాలనుకొనేవారు ఈ మార్గాన్ని ఎంచుకోవచ్చు. ప్రత్యేకించి సీనియర్ సిటిజన్‌లకు ఇది స్థిరమైన ఆదాయ వనరుగా పని చేస్తుంది.ఆర్‌బీఐ ఆథరైజేషన్ పొందిన ఏదైనా బ్యాంక్ శాఖలో వీటిని కొనుగోలు చేయొచ్చు. ఇందుకోసం కేవైసీ పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. బ్యాంక్ వెబ్‌సైట్లు, ఆర్‌బీఐకి చెందిన రిటైల్ డైరెక్ట్ పోర్టల్ నుంచి కూడా ఈ బాండ్లను కొనుగోలు చేయొచ్చు.భారత నివాసితులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు వీటిని కొనుగోలు చేయొచ్చు. ఎన్నారైలకు అవకాశం లేదు.ఉదాహరణకు మీరు ఈ బాండ్లలో రూ.1 లక్ష పెట్టుబడి పెడితే 8.05 శాతం వడ్డీ చొప్పున ప్రతి ఆరు నెలలకు దాదాపు రూ.4 వేలు చొప్పున మీ బ్యాంక్ ఖాతాలో జమ అవుతుంది. వడ్డీ ఆదాయంపై పన్ను వర్తిస్తుంది. బాండ్ కొనుగోలుదారుడి ఆదాయ శ్లాబు రేటుపై ఇది ఆధారపడి ఉంటుంది. ఫారం 15G/15H సమర్పించడం ద్వారా అర్హులైన వారు టీడీఎస్ నుంచి మినహాయింపు పొందొచ్చు.కాంపౌండింగ్ ప్రయోజనం ఉండదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి.



# జూన్‌లో రికార్డు స్థాయిలో SIP పెట్టుబడులు

దిల్లీ: క్రమానుగత పెట్టుబడి విధానం (సిప్)లో పెట్టుబడులు పెట్టే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. జూన్ నెలలో రికార్డు స్థాయిలో రూ.27,269 కోట్లు మ్యూచువల్ ఫండ్లలోకి పెట్టుబడులు వచ్చాయి. మే నెలలో ఈ మొత్తం రూ.26,668 కోట్లుగా ఉంది. సిప్ పెట్టుబడులు తొలిసారి రూ.27 వేల కోట్ల మార్కు దాటడం ఇదే తొలిసారి. గత నెలతో పోలిస్తే మొత్తంగా మ్యూచువల్ ఫండ్లలోకి పెట్టబడులు 67 శాతం మేర పెరిగాయి. మే నెలలో రూ.29,572 కోట్లు పెట్టుబడులు రాగా.. జూన్‌లో ఈ మొత్తం రూ.49,310 కోట్లుగా ఉన్నట్లు మ్యూచువల్ ఫండ్ సంస్థల సంఘం (యాంఫీ) బుధవారం వెల్లడించింది.

ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ కేటగిరీలో జూన్ నెలలో రూ.23,587 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. మే నెలలో ఈ మొత్తం రూ.19,013 కోట్లుగా ఉంది. ఈఎల్ఎస్ఎస్ ఫండ్స్ మినహా అన్ని ఈక్విటీ కేటగిరీల్లోనూ పెట్టుబడులు తరలివచ్చాయి. ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్‌లోకి అత్యధికంగా రూ.5,733 కోట్లు రాగా.. స్మాల్ క్యాప్ ఫండ్స్‌లోకి రూ.4,024 కోట్లు, మిడ్‌క్యాప్ ఫండ్స్‌లోకి రూ.3,754 కోట్లు వచ్చాయి.

డెట్ మ్యూచువల్ ఫండ్స్ కేటగిరీలో జూన్ నెలలో నికరంగా రూ.1,711 కోట్లు పెట్టుబడులు తరలివెళ్లాయి. మే నెలలో ఈ మొత్తం రూ.15,908 కోట్ల ఔట్‌ఫ్లో ఉంది. షార్ట్ డ్యూరేషన్ ఫండ్స్‌లోకి రూ.10,276 కోట్లు, మనీ మార్కెట్ ఫండ్స్‌లోకి రూ.9,484 కోట్లు వచ్చాయి. లిక్విడ్ ఫండ్స్ నుంచి అత్యధికంగా రూ.25,196 కోట్లు తరలిపోయాయి. హైబ్రిడ్ ఫండ్స్‌లోకి ఇన్‌ఫ్లోస్ 12 శాతం మేర పెరిగి రూ.23,222 కోట్లుగా నమోదైనట్లు యాంఫీ డేటా వెల్లడించింది. ఆర్బిట్రేజ్ ఫండ్స్‌లోకి రూ.15,584 కోట్లు వచ్చాయి. జూన్ నెలలో గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి అత్యధికంగా రూ.2,080 కోట్లు వచ్చాయి. మ్యూచువల్ ఫండ్స్ నిర్వహణలోని మొత్తం ఆస్తుల విలువ 3 శాతం పెరిగి రూ.74.14 లక్షల కోట్లకు చేరింది. మే నెలలో ఈ మొత్తం రూ.71.93 లక్షల కోట్లుగా ఉంది.

పెరిగిన సిప్ ఖాతాలు: జూన్ నెలకు గానూ సిప్ చేసిన ఖాతాల సంఖ్య మే నెలతో పోలిస్తే 8.56 కోట్ల నుంచి 8.64 కోట్లకు పెరిగాయి. సిప్ నిర్వహణలోని ఆస్తుల మొత్తం రూ.15.31 లక్షల కోట్లకు చేరింది. మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ మొత్తం ఆస్తుల విలువలో సిప్ వాటానే 20.2 శాతం కావడం గమనార్హం. అలాగే మొత్తం సిప్ ఖాతాల సంఖ్య కూడా 9.06 కోట్ల నుంచి 9.19 కోట్లకు పెరిగింది.

# అదొక టాక్సిక్ రిలేషన్‌షిప్‌లా ఫీలయ్యా: సమంత




**మానసిక, శారీరక ఆరోగ్యానికి సంబంధించిన పలు అంశాలపై 'టేక్ 20 హెల్త్' వేదికగా అవగాహన కల్పిస్తున్నారు నటి సమంత . ఆయా రంగాలకు చెందిన నిపుణులను ఇంటర్వ్యూ చేయడమే కాకుండా తన జీవితానికి సంబంధించిన పలు అంశాలనూ అందులో పంచుకుంటున్నారు. ఈక్రమంలోనే కొన్నిరోజుల క్రితం 'బయోహ్యాకింగ్'పై జరిగిన చిట్‌చాట్‌లో సమంత ఆసక్తికర విషయాన్ని బయటపెట్టారు. ఒకానొక సమయంలో మొబైల్‌కు తాను ఎంతగా ఎడిక్ట్ అయ్యారో చెప్పారు. ఫోన్ లేకుండా తాను ఉండలేకపోయేదానినని తెలిపారు. అదొక టాక్సిక్ రిలేషన్‌షిప్‌లా ఫీలయ్యానన్నారు. ఆ అలవాటును తాను ఏవిధంగా అధిగమించారో వెల్లడించారు.**

**"వ్యక్తిగత జీవితానికి సంబంధించి నేను ఎన్నో మార్పులు చేసుకున్నాను. నాకంటూ ఒక ప్రత్యేకమైన రొటీన్ ఏర్పాటుచేసుకుని.. దానిని ఫాలో అవుతున్నా. అందుకు సంతోషంగా ఉన్నా. ఫోన్ విషయంలో మాత్రం తొలుత నన్ను నేను కంట్రోల్ చేసుకోలేకపోయా. ఫోన్ వాడకానికి బాగా అలవాటు పడ్డా. ఒకానొక సమయంలో ఇది కరెక్టేనా అని నన్ను నేను ప్రశ్నించుకున్నా. ఆ అలవాటు నుంచి బయటపడేందుకు డిజిటల్ డిటాక్స్ ఫాలో అయ్యా. ఎవరితోనూ మాట్లాడకుండా, ఫోన్ చూడకుండా, ఇతరులను కలవకుండా.. ఇలా సుమారు మూడు రోజులపాటు ఉండాలని నిర్ణయించుకున్నా. అలా కొన్నిరోజులపాటు పాటించిన తర్వాత ఎంతో మారా" అని సమంత తెలిపారు. సమంత ప్రస్తుతం నటిగానే కాకుండా నిర్మాత, వ్యాపారవేత్తగా రాణిస్తున్నారు. 'సాకి' దుస్తుల బ్రాండ్‌తోపాటు సీక్రెట్ ఆల్కమిస్ట్ అనే బ్యూటీ, కాస్మొటిక్స్, పర్సనల్ కేర్ సంస్థ సహ వ్యవస్థాపకురాలిగా వ్యవహరిస్తున్నారు.**

# స్టార్‌హీరో కొత్త సినిమా.. గుర్తు పట్టలేని విధంగా ఫస్ట్‌లుక్

కన్నడ స్టార్‌హీరో శివ రాజ్‌కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం '666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్'. 'సప్త సాగరాలు దాటి' ఫేమ్ హేమంత్ ఎం రావు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. డాలీ ధనుంజయ కీలక పాత్రలో కనిపించనున్నారు. శివన్న పుట్టినరోజు (జులై 12)ను పురస్కరించుకొని తాజాగా ఈ సినిమా నుంచి ఆయన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం నెట్టింట షేర్ చేసింది. వయసు మీద పడిన వ్యక్తిగా.. సూట్ ధరించి.. చేతిలో తుపాకీతో ఆయన రెట్రో లుక్ ఒకప్పటి నటులను గుర్తు చేసేలా ఉంది. వైశాక్ గౌడ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 1970 నేపథ్యంలో ఈ సినిమా కథ సాగనుందని సమాచారం. తెలుగు, కన్నడ భాషల్లో ఈ సినిమా సిద్ధమవుతోంది.

హేమంత్ ఎం రావు రూపొందించిన గత చిత్రం 'సప్తసాగరదాచే ఎల్లో' సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకున్న విషయం తెలిసిందే. ఇదే చిత్రాన్ని తెలుగులో 'సప్త సాగరాలు దాటి' పేరుతో విడుదల చేశారు. రెండు భాగాలుగా ఈసినిమా విడుదలైంది. దీని తర్వాత ఆయన శివ రాజ్‌కుమార్‌తో 'భైరవన కొనే పాట' అనే సినిమా ప్రకటించారు. 14వ శతాబ్దంలో జరిగే యాక్షన్ డ్రామాగా దీనిని సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ కూడా విడుదలైనప్పటికీ.. అనివార్య కారణాల వల్ల వాయిదా పడింది. ఈ క్రమంలోనే వీరిద్దరి కాంబోలో '666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్' ఫిక్స్ అయింది. మరోవైపు, వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు శివ రాజ్‌కుమార్. ప్రస్తుతం ఆయన 'ఉత్తరకాండ', '45', 'పెద్ది', 'జైలర్ 2' చిత్రాల్లో నటిస్తున్నారు.





# ఈసారి కనికరం ఉండదు.. కొత్త చిత్రాన్ని ప్రకటించిన యంగ్ హీరో..

టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని వరుస సినిమాలతో అలరిస్తున్నారు యంగ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ. తాజాగా ఆయన మరో కొత్త సినిమాను ప్రకటించారు. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణసంస్థ ఓ ఆసక్తికర పోస్టర్‌ను పంచుకుంది. 'బడాస్' పేరుతో ఇది రానున్నట్లు తెలిపింది.

రవికాంత్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది 'బడాస్' విడుదల కానుంది. "మీరు ఇప్పటివరకూ హీరోలను, విలన్‌లను చూసి ఉంటారు. కానీ, ఇప్పుడు వారికి మించి చూస్తారు. ఈసారి కనికరం లేకుండా ఫైర్ సెట్ చేస్తాడు" అని నిర్మాణ సంస్థ ప్రకటించింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు.

మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్నారు సిద్ధూ జొన్నలగడ్డ. ఇటీవల 'జాక్' సినిమాతో ప్రేక్షకులను పలకరించారు. అయితే ఆ చిత్రం ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. ప్రస్తుతం ఆయన 'తెలుసు కదా'లో నటిస్తున్నారు. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలు. నీరజ కోన దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకురానుంది.

# బంగ్లా, పెద్ద కారు, డైమండ్స్.. ఇవే కోరుకున్నా.. సామాజిక సేవ నావల్ల కాదు!

**సామాన్యులకు సేవ చేయడం కోసం రంగుల ప్రపంచాన్ని కాదనుకుని రాజకీయాల్లోకి వచ్చిన తారలు ఎంతోమంది. అందులో సక్సెస్ అయినవారు కొందరైతే విఫలమైన వారు మరికొందరు! కానీ, బాలీవుడ్ ఫైర్‌బ్రాండ్ కంగనా రనౌత్ తొలి ప్రయత్నంలోనే ఎంపీగా గెలిచి తన సత్తా చాటారు. ప్రజల కోసం పనిచేస్తానంటూ బింకాలు పలికారు. కానీ, ఏడాది తిరిగేసరికి రాజకీయ జీవితమే విసుగొచ్చిందంటున్నారు.**



**ఈ పంచాయితీ ఏంది?**

కంగనా రనౌత్ మాట్లాడుతూ.. రాజకీయ జీవితాన్ని నేను ఎంజాయ్ చేయడం లేదు. ఎందుకంటే ఇక్కడ సామాజిక సేవ చేస్తున్నట్లే అనిపిస్తోంది. నేను మహిళల హక్కుల కోసం పోరాడాను, కానీ ప్రజలకు సేవ చేయాలని ఎన్నడూ అనుకోలేదు. కొందరు నాలా ధ్వంసమైందని నా దగ్గరకు వచ్చి చెప్తుంటారు. పంచాయతీ స్థాయిలోని సమస్యలను నా ముందు ఏకరువు పెడతారు.

**PM పదవి కోసం పోటీ?**

నేను ఎంపీనన్న విషయమే లెక్క చేయరు. రోడ్లు బాలేకపోయినా నాకే చెప్తారు. అది రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఉంటుందన్నా సరే.. నీ దగ్గర డబ్బులున్నాయిగా.. వాటితో బాగు చేయించమని డిమాండ్ చేస్తారు. రాజకీయంలో ఇంకా ముందుకు వెళ్లాలనైతే నేను అనుకోవడం లేదు. ప్రధానమంత్రి పదవికి పోటీపడేంత సమర్థురాలిని కాను. ఆ పోస్ట్ కోసం పోటీపడేంత అర్హత లేదు, ఆసక్తి అంతకన్నా లేదు.

**నేను సెల్ఫిష్**

సామాజిక సేవ అనేది నా లైఫ్‌లో లేదు. నేను చాలా సెల్ఫిష్ జీవితాన్ని గడిపాను. పెద్ద ఇల్లు, మంచి కారు, వజ్రాల ఆభరణాలు ఉండాలనుకున్నాను. అందంగా కనిపించాలనుకునేదాన్ని. నేను కోరుకున్నట్లే బతికాను. కానీ, దేవుడు నన్ను ఇటువైపు ఎందుకు నడిపించాడో తెలియడం లేదు. నా జీవితాన్ని ప్రజల కోసం త్యాగం చేయలేను. పూర్తిగా సామాజిక సేవకు అంకితం చేసే జీవితం నాకిష్టం లేదు. అలా జరగాలని కూడా నేను కోరుకోను అని కంగనా చెప్పుకొచ్చారు.

**సినిమా**

కంగనా.. 2024లో జరిగిన లోకసభ ఎన్నికల్లో హిమాచల్ ప్రదేశ్.. మండి నియోజకవర్గం నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. సినిమాల విషయానికి వస్తే.. తెలుగులో ఏక్ నిరంజన్ మూవీలో హీరోయిన్‌గా నటించారు. బాలీవుడ్‌లో అనేక సినిమాలు చేసిన ఆమె చివరగా ఎమర్జెన్సీ చిత్రంలో ఇందిరా గాంధీ పాత్రలో మెప్పించారు. ఈ మూవీలో కంగనా నటించడంతో పాటు దర్శకురాలిగా, నిర్మాతగానూ వ్యవహరించారు. ఈ మూవీ నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోంది.

# దీపిక, ప్రియాంక కాదు.. దీవి కొన్న అందాల నటి తెలుసా.. అక్కడ ఏం చేస్తోందో..!

ఇంపోర్టెడ్ కార్లు, ఇంద్ర భవనాలు,నుంచి కళాఖండాలను దాటి క్రికెట్ టీమ్స్ దాకా కాదేదీ అనర్హం. తారల దర్పానికి, స్టార్ డమ్ ప్రదర్శనకి అన్నట్టుగా సాగుతోంది. ఇప్పుడిప్పుడే కార్ల ట్రెండ్ పాతబడుతూ వాటి స్థానంలో ప్రైవేట్ జెట్స్ సైతం సూపర్ స్టార్లకు అలంకారంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో బాలీవుడ్‌కి చెందిన ఓ అందాల నటి ఏకంగా ఐలాండ్‌నే కొనుగోలు చేసిందని తెలుస్తోంది. ఈ వార్త వినగానే మన కళ్ల ముందు మెదిలే బాలీవుడ్ టాప్ హీరోయిన్స్‌లో దీపికా పదుకోన్, ప్రియాంకా చోప్రా, అలియా భట్, ఐశ్వర్యా రాయ్ వంటివారు ముందుండడం సహజమే.

అయితే వీరందరూ కాకుండా.. నిజం చెప్పాలంటే విజయాల్లో వీరి సరసన నిలబడే స్థాయి లేని నటి ఐలండ్ క్వీన్‌గా మారిందనేది తెలుసుకోదగ్గ విశేషమే. ఆమె పేరు గ్లామర్ స్టార్ జాక్వలిన్ ఫెర్నాండెజ్. విదేశాల నుంచి మన దేశానికి వచ్చి సక్సెస్ అయిన తారల్లో ఒకరు శ్రీలంకకు చెందిన జాక్వలిన్. దాదాపు పాతికేళ్ల క్రితం 2006లో మిస్ యూనివర్స్ పోటీల్లో శ్రీలంకకు సారథ్యం వహించిన ఈ బ్యూటీకి కిరీటం దక్కకపోయినా బాలీవుడ్ ఛాన్సులు దండిగానే దక్కాయి. అలా 2009 నుంచి వరుస సినిమాలు చేసుకుంటూ అదే పనితో ఆగిపోకుండా రకరకాల వ్యాపారాల్లోనూ ఆమె తనదైన ముద్ర వేసింది. ఇప్పటికే ముంబైలో, శ్రీలంకలో విలాసవంతమైన అపార్ట్‌మెంట్, లగ్జరీ కార్లు, బ్రాండెడ్ వస్తువులు సైతం ఆమె స్వంతం. స్టార్ డమ్‌లో దిగువన ఉన్నా ఇన్ కమ్‌లో ముందున్న ఈ భామ ఆస్తులు దాదాపుగా రూ.100కోట్ల పైమాటే అని సమాచారం.

ఈ నేపథ్యంలోనే ఆమె స్వదేశంలో, అంటే శ్రీలంక తీర ప్రాంతంలో ఒక ప్రైవేట్ దీవిని కూడా ఆమె కొనుగోలు చేసినట్టు తెలిసింది. ఇది బహిరంగంగా ఆమె ప్రకటించని విషయమే అయినా, తాజాగా వెలుగులోకి వచ్చింది. జాక్వలిన్ ఈ ప్రైవేట్ దీవిని కుటుంబం కోసం కొనుగోలు చేసినట్టు విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నాయి. అక్కడ ఎటువంటి నిర్మాణాలు జరిగాయో కానీ, అది పూర్తి స్థాయిలో పర్యాటకుల నుంచి దూరంగా, నిశ్శబ్దత నడుమ ఆమె తన కోసం విశ్రాంతి కోసం ఏర్పాటు చేసుకున్న ప్రదేశమని అంటున్నారు. ఈ వార్త వెలుగులోకి రావడం వల్ల బాలీవుడ్‌లో జాక్వలిన్ స్థానం, ఆమె సంపద, జీవనశైలి పై కొత్త చర్చ మొదలైంది. ఎందుకంటే బాలీవుడ్‌లో ఇది అరుదైన విషయమే మరి. నటుల్లో స్వంత దీవిని కలిగిన నటి అనే ఘనతను జాక్వలిన్ ఒక్కరే దక్కించుకుంది.

**ఎక్కడ? ఎప్పుడు?**

శ్రీలంక దక్షిణ తీరానికి సమీపంగా 2012లో సుమారు 4 ఎకరాల ప్రైవేట్ దీవిని సుమారుగా రూ.3కోట్లకు జాక్వలిన్ ఫెర్నాండెజ్ కొనుగోలు చేసినట్టు సమాచారం. ఈ దీవి ఖరీదు చేసినప్పుడు, 'విలాసవంతమైన విల్లా నిర్మాణం' ఉండొచ్చని అంచనా వేశారట, అయితే అక్కడ అలాంటి నిర్మాణం జరిగిందా లేదా అనేది స్పష్టంగా వెలుగు చూడలేదు. ఈ దీవి, మాజీ శ్రీలంక క్రికెట్ కెప్టెన్ కుమార్ సంగక్కరా కి చెందిన సొంత దీవి దగ్గరనే ఉందని కూడా తెలుస్తోంది.

**కొసమెరుపు ఏమిటంటే...**

ఓ నాలుగేళ్ల క్రితం ఈ జాక్వెలిన్ పై మనీ లాండరింగ్ కేసులు దాఖలయ్యాయి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ముందు కూడా విచారణకు హాజరైంది. ఈ కారణం వల్లనే ఆమెకు ఘోస్ట్ సినిమాలో మన కింగ్ అక్కినేని నాగార్జున సరసన తెలుగులో నటించడానికి వచ్చిన ఛాన్స్ చేజారినట్టు సమాచారం.





# మీతో స్క్రీన్ పంచుకోవడం ఎప్పటికీ మర్చిపోలేను.. 'వార్ 2'పై కియారా పోస్ట్

**ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'వార్ 2' ఒకటి. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రానున్న ఈ సినిమాలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో నటించారు. కియారా అడ్వాణీ హీరోయిన్‌గా కనిపించనున్నారు. తాజాగా ఆమె ఈ సినిమాపై పోస్ట్ పెట్టారు. ప్రపంచం దీన్ని ఎప్పుడు చూస్తుందా అని ఆసక్తిగా ఉన్నట్లు పేర్కొన్నారు.**

**ఇటీవల ఈ సినిమా షూటింగ్ పూర్తయినట్లు తెలుపుతూ తారక్, హృతిక్‌లు పోస్ట్‌లు పెట్టిన సంగతి తెలిసిందే. అందులో హృతిక్ పోస్ట్‌ను షేర్ చేసిన కియారా.. "ఈ సినిమా విషయంలో మీరెంత ఆసక్తిగా ఉన్నారో నేనూ అలానే ఉన్నాను. మీతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం. ఎన్టీఆర్‌తో కలిసి అయాన్ ముఖర్జీ సృష్టించిన అద్భుతాన్ని ప్రపంచం ఎప్పుడు చూస్తుందా అని ఎదురు చూస్తున్నాను. మన టీమ్ మొత్తం ఈ సినిమాకు ప్రాణం పోసింది" అని రాసుకొచ్చారు.ఇటీవల ఈ సినిమాపై పోస్ట్ పెట్టిన ఎన్టీఆర్.. హృతిక్ ఎనర్జీ తననెంతో ఆకర్షించిందని తెలిపారు. ఈ సినిమా షూటింగ్ సమయంలో ఎన్నో విషయాలు నేర్చుకున్నట్లు చెప్పారు. 'వార్ 2'తో అయాన్ ప్రేక్షకులకు పెద్ద సర్‌ప్రైజ్ సిద్ధం చేశారంటూ అభిమానుల్లో జోష్ నింపారు. హిట్ మూవీ 'వార్'కు సీక్వెల్ రూపొందిన స్పై థ్రిల్లర్ సినిమా ఇది. భారీ మల్టీస్టారర్‌గా రూపొందుతోన్న ఈ సినిమాను ప్రకటించిన నాటినుంచి ప్రేక్షకుల్లో అంచనాలు నెలకొన్నాయి. ఆగస్టు 14న ఈ చిత్రం విడుదల కానుంది.**



## క్రికెట్ టీమ్‌ను కొన్న చాహల్ గర్ల్ ఫ్రెండ్..?

సోషల్‌మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్, భారత స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ రూమర్ గర్ల్ ఫ్రెండ్ ఆర్జే మహ్వాష్ క్రీడా రంగంలోకి అడుగుపెట్టింది. ఓ క్రికెట్ జట్టుకు ఆమె ఇప్పుడు యజమాని అయ్యారు. ఛాంపియన్స్ లీగ్ టీ10 టోర్నీలో ఒక జట్టు సహయజమానిగా ఆమె వాటా కొనుగోలు చేసింది.ఈ విషయాన్ని మహ్వాష్ స్వయంగా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో అభిమానులతో పంచుకుంది.

అయితే జట్టు పేరును మాత్రం ఇంకా వెల్లడించలేదు. ప్రస్తుతం ఆమె పెట్టిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరలవుతోంది.కాగా తొట్టతొలి ఛాంపియన్స్ లీగ్ టీ10 ఎడిషన్ ఆగస్టు 22 నుండి 24 వరకు ఢిల్లీ వేదికగా జరుగుతుంది. ఈ లీగ్ కమిషనర్ భారత మాజీ క్రికెటర్ చేతన్ శర్మ వ్యవహరించనున్నాడు. ఇందులో ఎలైట్ ఈగల్స్, మైటీ మావెరిక్స్, సూపర్ సోనిక్, డైనమిక్ డైనమోస్, బ్రేవ్ బ్లేజర్స్, విక్టరీ వాన్‌గార్డ్, స్టెల్లార్ స్ట్రైకర్స్ , సుప్రీం స్టాలియన్స్ మొత్తం ఎనిమిది జట్లు పాల్గొనున్నాయి.

ఈ టోర్నీలో భారత మాజీ క్రికెటర్లతో పాటు వివిధ వృత్తులకు చెందిన ప్రముఖులు భాగం కానున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా లోకల్ యంగ్ టాలెంట్‌కు దిగ్గజ ఆటగాళ్లతో కలిసి ఆడే అవకాశం కల్పించినట్లు సమాచారం. ఈ లీగ్‌కు సంబంధించి పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడించే అవకాశముంది. ఇక ఇది ఇలా ఉండగా.. చాహల్, ఆర్జే మహ్వాష్ గత కొంతకాలంగా డేటింగ్‌లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. వీరిద్దరూ ఏదో ఒక విషయంతో తరుచూ వార్తల్లో నిలుస్తున్నారు.




## ఆయన సలహాతోనే నాలో నేను మాట్లాడుకుంటున్నా: పంత్

టీమ్‌ఇండియా టెస్ట్ వైస్ కెప్టెన్ రిషభ్ పంత్ మైదానంలో ఎప్పుడూ సరదాగా ఉంటాడనే విషయం అందరికీ తెలిసిందే. ముఖ్యంగా వికెట్‌కీపింగ్ చేస్తున్నప్పుడు ఎంతో ఫన్నీగా ఉంటాడు. తన హాస్యంతో, చేష్టలతో సహచర ఆటగాళ్లతోపాటు ప్రత్యర్థి జట్టు ప్లేయర్లను ఆట పట్టిస్తుంటాడు. పంత్ సంభాషణలు చాలాసార్లు స్టంప్ మైక్‌లు రికార్డు చేయగా,.. అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లోనూ పంత్ హుషారుగా ఉంటూ ప్లేయర్లను నవ్విస్తున్నాడు. అయితే, లీడ్స్ టెస్టులో రెండు శతకాలు బాదిన పంత్ నాలుగో రోజు ఆరంభంలో బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ప్రశాంతంగా ఉండేందుకు తనలో తాను మాట్లాడుకోగా అవి స్టంప్ మైక్‌లో రికార్డయ్యాయి. ఇలా తనలో తాను మాట్లాడుకోవడానికి వెనుకున్న కారణాన్ని పంత్ తాజాగా వెల్లడించాడు.

'ఒక బ్యాటర్‌గా నాతో నేను మాట్లాడుకుంటూ ఉండాలనేది నా ఆలోచన. ఎప్పుడూ నేను ఇదే విధానాన్ని అనుసరిస్తా. కానీ, ఈ సిరీస్‌లో స్టంప్ మైక్ నా మాటలను ఎక్కువగా గ్రహిస్తోంది. నా చిన్నతనంలో నేను ఏం చేయాలో నాకు నేనే చెప్పుకొంటూ ఉండేవాడిని. నా కోచ్ తారక్ సిన్హా నీతో నువ్వు మాట్లాడుకో అని సలహా ఇచ్చారు. అప్పటి నుంచి ఇదే విధానాన్ని ఫాలో అవుతున్నా. ఇది నాకు చాలా సహాయపడుతోంది' అని పంత్ పేర్కొన్నాడు.

## గిల్.. లార్డ్స్‌లోనూ జిగేల్ అంటే..!



రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ .. టీమ్‌ఇండియా , ఇంగ్లాండ్ సిరీస్‌కు ముందు సుదీర్ఘ ఫార్మాట్‌కు తమ రిటైర్మెంట్‌ను ప్రకటించారు. దీంతో శుభ్‌మన్ గిల్.. టీమ్‌ఇండియా టెస్ట్ పగ్గాలు అందుకున్నాడు. కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత గిల్ అద్భుతంగా రాణిస్తున్నాడు. లీడ్స్‌లోని హెడింగ్లీ వేదికగా జరిగిన మొదటి మ్యాచ్‌లోనే సెంచరీతో ఆకట్టుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో 147, రెండో ఇన్నింగ్స్‌లో 8 రన్స్ చేశాడు.

ఇక బర్మింగ్ హామ్‌లోని ఎడ్జ్ బాస్టన్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. మొదటి ఇన్నింగ్స్‌లో ఏకంగా డబుల్ సెంచరీతో విరుచుకుపడ్డాడు. క్రీజులో ఎంతో ఓపికగా బంతులను ఎదుర్కొన్నాడు. 387 బాల్స్‌లో 269 పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో పరిస్థితులకు అనుగుణంగా చాలా వేగంగా పరుగులు రాబట్టాడు. 162 బంతులు ఎదుర్కొని 161 రన్స్ చేశాడు. 148 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇలా ఒక మ్యాచ్‌లో సెంచరీతోపాటు, 150కి పైగా స్కోర్ చేసిన ఏకైక బ్యాటర్‌గానూ నిలిచాడు. అలాగే ఒకే మ్యాచ్‌లో అత్యధిక పరుగులు చేసిన తొలి భారత బ్యాటర్‌గానూ రికార్డు సృష్టించాడు. గిల్ ఈ మ్యాచ్‌లో మొత్తం 430 పరుగులు చేశాడు. ఇలా అతడు మొత్తంగా ఇప్పటి వరకు రెండు మ్యాచుల్లో ఏకంగా 585 పరుగులు సాధించాడు.

**వారి సరసన నిలవాలంటే..**

జులై 10 నుంచి లార్డ్స్ వేదికగా ఇంగ్లాండ్‌తో టీమ్‌ఇండియా తలపడనుంది. భారత్ తరఫున ఈ వేదికలో సెంచరీ చేసిన తొలి బ్యాటర్ వినోద్ మన్కడ్. జూన్ 19, 1952లో అతడు 184 పరుగులు చేశాడు. తర్వాత దిలీప్ వెంగ్‌సర్కార్ 1979, 1982, 1986లో మూడు సార్లూ ఈ వేదికగా సెంచరీలు చేశాడు. ఇలా లార్డ్స్‌లో ఒకటి కంటే ఎక్కువ శతకాలు బాదిన ఏకైక టీమ్‌ఇండియా బ్యాటర్‌గా నిలిచాడు. గుండప్ప విశ్వనాథ్ 1979లో 337 బంతుల్లో 113 పరుగులు, రవిశాస్త్రి జులై 26, 1990న 184 బంతుల్లో 100, మహ్మద్ అజారుద్దీన్ జులై 26, 1990న 111 బంతుల్లో 121, సౌరభ్ గంగూలీ జూన్ 20, 1996న 301 బంతులు ఎదుర్కొని 131 పరుగులు చేశాడు. అయితే దాదాకు అదే తొలి అంతర్జాతీయ మ్యాచ్ కావడం విశేషం. అజిత్ అగార్కర్ తన కెరీర్‌లో ఒకే ఒక సెంచరీ సాధించాడు. అది కూడా లార్డ్స్ వేదికగానే 2002లో 190 బంతులు ఎదుర్కొని 109 పరుగులు చేశాడు. ది గ్రేట్ వాల్ ఆఫ్ ఇండియాగా పేరున్న రాహుల్ ద్రవిడ్ జులై 21, 2011న 220 బంతులు ఎదుర్కొని 103 పరుగులు, అజింక్య రహానే జులై 17, 2014న 154 బంతుల్లో 103, ఆగస్టు 12, 2021లో కేఎల్ రాహుల్ 250 బంతుల్లో 129 పరుగులు చేశాడు. ప్రస్తుతం భీకరమైన ఫామ్‌లో ఉన్న శుభ్‌మన్ గిల్.. క్రికెట్‌కు పుట్టినిల్లుగా పేరున్న లార్డ్స్‌లోనూ సెంచరీ కొడితే.. ఇక్కడ ఈ ఫీట్ సాధించిన 11వ భారత బ్యాటర్‌గా నిలుస్తాడు.




# లార్డ్స్‌లో లడాయి.. క్రికెట్‌కే కాదు.. వివాదాలకూ పుట్టినిల్లే!

**లార్డ్స్.. ఈ మైదానాన్ని క్రికెట్‌కు పుట్టినిల్లు అంటారు. ఈ గ్రౌండ్ పేరు చెప్పగానే ఎన్నో విశిష్టతలు, రికార్డులు, ప్లేయర్ల అద్భుత ప్రదర్శనలు గుర్తుకు వస్తాయి. అంతేకాదు కొన్ని వివాదాలూ క్రికెట్ అభిమానులకు గుర్తుకు వస్తాయి. అవేంటో చూద్దాం!**

**చొక్కా విప్పి.. గిరగిరా తిప్పి..**

లార్డ్స్ అనగానే భారత క్రికెట్ అభిమానులకు సౌరభ్ గంగూలీనే గుర్తుకు వస్తాడు! ఎందుకంటే ఈ మైదానంలోని బాల్కనీలోనే నిల్చుని దాదా తన చొక్కా విప్పి.. గిరగిరా తిప్పి సంబరాలు చేసుకున్నాడు. 2002 జూన్‌లో ఇంగ్లాండ్‌పై నాట్‌వెస్ట్ ట్రోఫీ గెలిచిన సందర్భంగా అప్పటి టీమ్‌ఇండియా కెప్టెన్‌గా ఉన్న గంగూలీ షర్ట్ విప్పి తనదైన శైలిలో సంబరాలు చేసుకున్నాడు. భారత క్రికెట్ చరిత్రలో ఇదో గుర్తుండిపోయే సంఘటన. అయితే దీని వెనుక ఓ రివేంజ్ ఉంది. అప్పట్లో సౌరభ్ గంగూలీ, ఇంగ్లాండ్ మాజీ ఆల్‌రౌండర్ ఆండ్రూ ఫ్లింటాఫ్ మధ్య తరుచుగా వాగ్వాదాలూ జరుగుతూ ఉండేవి. నాట్‌వెస్ట్ ట్రోఫీకి నాలుగు నెలల ముందు ఫిబ్రవరి 3, 2002న ముంబయిలోని వాంఖడే స్టేడియంలో ఇంగ్లాండ్, టీమ్ ఇండియా మధ్య వన్డే జరిగింది. ఈ పోరులో ఇంగ్లాండ్ విజయం సాధించింది. దీంతో ఫ్లింటాఫ్.. చొక్కా విప్పి సంబరాలు చేసుకున్నాడు. దీనికి బదులుగానే సౌరభ్ గంగూలీ లార్డ్స్ బాల్కనీలో 'చొక్కా 'సంబరాలు చేసుకున్నాడు.

**విరాట్, అండర్సన్ వివాదం!**

లార్డ్స్ వేదికగా 2021లో టీమ్‌ఇండియా, ఇంగ్లాండ్‌కు మధ్య జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్‌లో అప్పటి కెప్టెన్ విరాట్ కోహ్లీ , ఇంగ్లిష్ పేసర్ జేమ్స్ అండర్సన్ మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ గొడవ మైదానంలో కొద్దిసేపు ఉద్రిక్తతకు దారితీసింది. మ్యాచ్ నాలుగో రోజు కోహ్లీ దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో కోహ్లీ ఏకాగ్రతను దెబ్బ తీసేందుకు అండర్సన్ స్లెడ్జింగ్‌కు దిగాడు. దీంతో కోహ్లీ కూడా అదే రీతిలో బదులిచ్చాడు.

**2023 యాషెస్ క్లాష్!**

2023 యాషెస్‌లో భాగంగా లార్డ్స్ మైదానంలో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య టెస్ట్ మ్యాచ్ జరిగింది. అప్పుడు మెరిల్‌బోన్ క్రికెట్ క్లబ్ సభ్యులు, ఆసీస్ ఆటగాళ్ల మధ్య వివాదం చోటుచేసుకుంది. కొందరు ఎంసీసీ సభ్యులు ఆసీస్ ఆటగాళ్లను దూషించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ గొడవ ఇంగ్లాండ్ బ్యాటర్ జానీ బెయిర్‌స్టోను ఆసీస్ వికెట్ కీపర్ అలెక్స్ కేరీ వివాదాస్పద రీతిలో స్టంపింగ్ చేయడంతో ప్రారంభమైంది. ఆస్ట్రేలియా ఆటగాళ్లు లంచ్‌కు వెళుతున్న సమయంలో ఉస్మాన్ ఖవాజా, డేవిడ్ వార్నర్, ఎంసీసీ సభ్యులకు మధ్య వాగ్వాదం జరిగింది. ఈ సంఘటన అనంతరం ఎంసీసీ.. పలువురు సభ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. దీంతో ఈ వివాదానికి తెర పడింది.

**ఉమెన్స్ క్రికెట్‌లోనూ..**

సెప్టెంబర్ 24, 2022న టీమ్ ఇండియా, ఇంగ్లాండ్ మహిళల జట్ల మధ్య జరిగిన వన్డేలో ఓ వివాదం చోటు చేసుకుంది. దీప్తి శర్మ తన బౌలింగ్‌లో ఛార్లీ డీన్‌ను మన్కడింగ్ చేస్తూ ఆఖరి వికెట్‌గా పెవిలియన్‌కు పంపింది. దీని మీద అప్పుడు, ఆ తర్వాత కొన్ని రోజులు పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఈ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా గెలిచినా.. ఇంగ్లాండ్ ప్లేయర్లు, మాజీలు విమర్శలు చేస్తూనే వచ్చారు.

**మనపై ఆసీస్ అక్కసు**

ఇక ఇటీవల జరిగిన వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్‌కు ముందు కూడా ఓ వివాదం రేగింది. తమకు లార్డ్స్‌లో ప్రాక్టీస్ చేసేందుకు టీమ్ ఇండియా వల్ల అవకాశం దొరకలేదని ఆస్ట్రేలియా జట్టు ఆరోపించింది. ఆ సమయంలో టీమ్‌ఇండియా ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌కు ముందు లార్డ్స్‌లో ప్రాక్టీస్ చేస్తోంది. తర్వాత ఆసీస్‌కు నిర్వాహకులు అవకాశం ఇవ్వడంతో ఆ వివాదం సద్దుమణిగింది. లార్డ్స్ పేరు చెప్పగానే ఎంత వద్దనుకున్నా ఇప్పటికీ ఈ సంఘటనలు క్రికెట్ అభిమానులకు గుర్తుకు వస్తాయి. జులై 10 నుంచి ఇంగ్లాండ్, టీమ్‌ఇండియా మధ్య మూడో టెస్ట్ మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే ఈ సిరీస్‌లో ఇంగ్లాండ్, టీమ్‌ఇండియా 11తో సమఉజ్జీలుగా ఉన్నాయి. దీంతో లార్డ్స్‌లో జరగనున్న టెస్ట్ మ్యాచ్ ఇరు జట్లకూ కీలకం కానుంది. ఇలాంటి ఇంట్రెస్టింగ్ పోరు సాఫీగా సాగుతుందా? లేక గత పరిస్థితులు ఏమన్నా పునరావృతమవుతాయా అనేది చూడాలి.

## రైజింగ్ 'గ్రాండ్' స్టార్

**వరుసగా మూడో గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆడిన రిత్విక్**
**వింబుల్డన్ టోర్నీ పురుషుల డబుల్స్‌లో ఆకట్టుకున్న వైనం**
**నాలుగేళ్లుగా ఏటీపీ టూర్‌లో నిలకడగా ఫలితాలు**
**దేవిస్‌కప్ టోర్నమెంట్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం**
**24 ఏళ్లకే డబుల్స్ స్పెషలిస్ట్‌గా గుర్తింపు**




టెన్నిస్ రాకెట్ చేతపట్టిన ప్రతి ప్లేయర్ గ్రాండ్‌స్లామ్ ఆడాలనే కలలు కంటాడు. అందులోనూ 148 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన వింబుల్డన్ కోర్టులో అడుగు పెట్టాలనిఅందరికీ ఉంటుంది. కానీ దాన్ని కొందరు మాత్రమే నిజం చేసుకుంటారు. నాలుగు గ్రాండ్‌స్లామ్ టోర్నీలలో వింబుల్డన్‌కు ఉన్న క్రేజే వేరు. నిగనిగలాడే పచ్చిక కోర్టులు... ఎంత గొప్ప ప్లేయర్లయినా తెలుపు రంగు దుస్తులతోనే ఆడాలన్న నిబంధన... దీనిని ప్రతి ఒక్కరూ పాటించడం... ఇదొక అనిర్వచనీయ అనుభూతి.

లండన్‌లోని ఆల్ ఇంగ్లండ్ క్లబ్‌లో నిర్వహించే ఈ ప్రతిష్టాత్మక టోర్నీలో ఈసారి మన హైదరాబాద్ ప్లేయర్ బొల్లిపల్లి రిత్విక్ చౌదరీ బరిలోకి దిగాడు. తొలి అడ్డంకిని దాటి రెండో రౌండ్‌కు చేరిన రిత్విక్... భవిష్యత్తుపై భరోసా పెంచుతున్నాడు. ఇప్పటి వరకు ముగ్గురు భారతీయులు మాత్రమే వింబుల్డన్ డబుల్స్ విభాగంలో విజేతలుగా నిలవగా... ఎప్పటికైనా ఇక్కడ చాంపియన్‌గా నిలవడమే తన జీవిత లక్ష్యమని రిత్విక్‌అంటున్నాడు.

అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సాధించాలని చిన్నప్పటి నుంచి కలలు కన్న బొల్లిపల్లి రిత్విక్‌చౌదరీ కెరీర్‌లో రెండు ఏటీపీ-250 టోర్నీ డబుల్స్ టైటిల్స్ గెలిచాడు. అధిక శాతం ఆటగాళ్లు కెరీర్ తొలినాళ్లలో సింగిల్స్‌పై దృష్టి పెట్టి... ఇక చాలు అనుకుంటున్న దశలో డబుల్స్‌కు మారడం పరిపాటి. అయితే రిత్విక్‌మాత్రం అందుకు భిన్నంగా కెరీర్ ఆరంభంలోనే తన లక్ష్యాలపై స్పష్టత ఏర్పరచుకున్నాడు. తన ఆటతీరుకు డబుల్స్ అనుకూలంగా ఉంటుందని భావించిన రిత్విక్‌సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నాడు. ఫలితంగా 24 ఏళ్ల వయసులోనే రెండు ఏటీపీ-250 టైటిల్స్ అతడి ఖాతాలో చేరాయి. ఏటీపీ డబుల్స్ ర్యాంకింగ్స్‌లో ప్రస్తుతం ప్రపంచ 79వ ర్యాంక్‌లో ఉన్న ఈ హైదరాబాదీ... ఈ ఏడాది వరుసగా మూడు గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లలోనూ బరిలోకి దిగి నిలకడ కనబర్చాడు. ఆర్‌స్టేలియా ఓపెన్, ఫ్రెంచ్ ఓపెన్‌లలో తొలి రౌండ్‌లోనే వెనుదిరిగిన రిత్విక్ వింబుల్డన్‌లో మాత్రం రెండో రౌండ్‌కు చేరుకున్నాడు. తొలిసారి వింబుల్డన్ బరిలోకి దిగడం చాలా ఆనందంగా ఉందన్న రిత్విక్... దీని వెనక తన తల్లిదండ్రులు ప్రతాప్, లక్ష్మి త్యాగాలు ఎన్నో ఉన్నాయని పేర్కొన్నాడు. ప్రపంచంలో అత్యుత్తమ టోర్నమెంట్‌లో తల్లిదండ్రుల సమక్షంలో మ్యాచ్ నెగ్గడం మరిచిపోలేని అనుభూతి అని అన్నాడు.

**డ్యాన్సింగ్, డ్రాయింగ్ కాదని...**

క్రికెట్‌ను మతంలా భావించే మన దేశంలో... అందరిలాగే రిత్విక్‌కూడా పెద్దయ్యాక ప్రొఫెషనల్ క్రికెటర్‌గా మారాలనుకున్నాడు. ఏక కాలంలో అనేక అంశాలపై ఆసక్తి కనబరిచే పిల్లల్లాగే రిత్విక్‌పసితనంలో అన్నీ చేస్తూ హైపర్ యాక్టివ్‌గా ఉండేవాడు. డ్యాన్సింగ్, డ్రాయింగ్ ఇలా అన్నీట్లో ముందుండేవాడు. దీంతో అతడిని ఏదైనా ఆటలో శిక్షణ ఇప్పించాలని తల్లిదండ్రులు భావించారు. క్రికెట్ నేర్పించాలని అనుకున్నా... రిత్విక్‌వయసు మరీ చిన్నది కావడంతో బంతితో దెబ్బలు తగులుతాయేమోననే భయంతో తల్లిదండ్రులు అతడిని ఇంటికి సమీపంలోని టెన్నిస్ కోచింగ్ సెంటర్‌లో చేర్పించారు.సికింద్రాబాద్‌లోని రైల్వే రిక్రియేషన్ క్లబ్ మైదానం సమీపంలోని 'ద స్కూల్ ఆఫ్ పవర్ టెన్నిస్' సెంటర్‌లో కోచ్ సీవీ నాగరాజ్ వద్ద ఓనమాలు నేర్చుకున్న రిత్విక్‌అండర్-12, అండర్-16 స్థాయిలో జాతీయ నంబర్‌వన్‌గా నిలిచాడు. ఒలింపియన్, భారత డేవిస్‌కప్ జట్టు మాజీ సభ్యుడు, వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో ఆడిన విష్ణువర్ధన్, ఆసియా క్రీడల్లో, డేవిస్‌కప్‌లో, గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో ఆడిన సాకేత్ మైనేని కూడా ఒకప్పుడు 'ద స్కూల్ ఆఫ్ పవర్ టెన్నిస్' సెంటర్‌లోనే శిక్షణ తీసుకున్నారు.

కోచ్ నాగరాజ్ వద్ద క్రమం తప్పకుండా తన ఆటకు మెరుగులు దిద్దుకున్న రిత్విక్ అంచలంచెలుగా ఎదిగి ఈ స్థాయికి చేరుకున్నాడు. ప్రపంచంలో ఎన్ని టెన్నిస్ టోర్నీలు ఉన్నా వింబుల్డన్ మాత్రం ప్రత్యేకమని రిత్విక్‌తల్లి లక్ష్మి వెల్లడించారు. వింబుల్డన్ అధికారిక వెబ్‌సైట్ నిర్వహించిన ప్రత్యేక ఇంటర్వ్యూలో లక్ష్మి... రిత్విక్ ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. స్టెఫీ గ్రాఫ్, పీట్ సంప్రాస్, లియాండర్ పేస్, మహేశ్ భూపతి, సానియా మీర్జా వంటి దిగ్గజ ఆటగాళ్లు విజేతలుగా నిలిచిన చోట తమ కుమారుడు కూడా ఆడటం మాటల్లో వర్ణించలేని అనుభూతి అని ఆమె అన్నారు.

**ఆర్థిక ఇబ్బందులకు ఎదురొడ్డి...**

టెన్నిస్ బాగా ఖర్చుతో కూడుకున్న క్రీడ కావడంతో ఒక దశలో రిత్విక్ శిక్షణకు ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. అయితే తమ కుమారుడి కెరీర్‌కన్నా తమకు ఏదీ ఎక్కువ కాదనుకున్న ఆ తల్లిదండ్రులు... రిత్విక్ లక్ష్యం కోసం అన్నీ వదిలేసుకున్నారు. ఎదుగుతున్న క్రమంలో అతడి ఆటతీరు ఆ నమ్మకాన్నివ్వగా... ఒక్కసారి ప్రొఫెషనల్ కెరీర్ ప్రారంభించాక ఇక వెనుదిరిగి చూడాల్సిన అవసరం లేకుండా పోయింది.

'వింబుల్డన్ ఆడుతున్నానని తెలిసినప్పుడు నా కన్నా మా అమ్మానాన్నే ఎక్కువగా సంతోషించారు. చిన్నప్పటి నుంచి ఇక్కడ ఆడాలని ఎన్నో కలలు కన్నా. ఇప్పటికి అది సాధ్యపడింది. దీని వెనక మా కుటుంబం మొత్తం కృషి ఉంది. ఈ విజయం నా ఒక్కడిది కాదు ఇందులో మా అమ్మ, నాన్న, అమ్మమ్మ పాత్ర ఎంతో ఉంది' అని తొలి రౌండ్ విజయానంతరం రిత్విక్‌అన్నాడు. కొలంబియాకు చెందిన నికోలస్ బరియెంటోస్‌తో కలిసి పురుషుల డబుల్స్ బరిలోకి దిగిన రిత్విక్... రెండో రౌండ్‌లో ఆరో సీడ్ జోడీ జో సాలిస్‌బరీ-నీల్ స్కుప్‌స్కీ (బ్రిటన్) చేతిలో పోరాడి ఓడిపోయారు.

రిత్విక్‌వింబుల్డన్ మెయిన్ 'డ్రా'కు అర్హత సాధించడంతో... చిన్నప్పటి నుంచి కన్న కల నిజమైనట్లు అనిపించింది. ప్రపంచంలో ఎన్ని టోర్నమెంట్‌లు ఉన్నా... వింబుల్డన్ అంటే వింబుల్డనే. ఆటలో హుందాతనానికి ఇది గొప్ప నిదర్శనం. ప్రపంచంలోని అత్యుత్తమ టోర్నీలో రిత్విక్ ఆడతాడని కలలో కూడా ఊహించలేదు. అందుకే లండన్‌లో అడుగు పెట్టిన మూడు రోజుల తర్వాత కూడా నమ్మశక్యంగా అనిపించలేదు. సంప్రాస్, స్టెఫీ గ్రాఫ్ వంటి దిగ్గజాలు ఆడిన చోట రిత్విక్ బరిలోకి దిగడం నాకెంతో గర్వంగా ఉంది.

**– లక్ష్మి, రిత్విక్‌తల్లి**

## వియాన్ ముల్డర్.. మళ్లీ అవకాశం వస్తుందో రాదో: క్రిస్ గేల్



జింబాబ్వేతో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్‌లో వియాన్ ముల్డర్ తాను 367 పరుగుల వద్ద ఉండగా దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేశాడు. అయితే ఈ నిర్ణయాన్ని వెస్టిండీస్ మాజీ క్రికెటర్ క్రిస్ గేల్ తీవ్రంగా వ్యతిరేకించాడు. బ్రియాన్ లారా పేరిట అజేయంగా 400 పరుగులతో ఉన్న రికార్డును అధిగమించి, క్రికెట్ చరిత్రలో తన పేరును లిఖించుకునే అద్భుత అవకాశాన్ని ముల్డర్ కోల్పోయాడని గేల్ అభిప్రాయపడ్డాడు. సౌతాఫ్రికా కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న వియాన్ ముల్డర్, బులవాయోలో జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో 334 బంతుల్లో 367 పరుగులు సాధించాడు. రెండో రోజు లంచ్ సమయానికి దక్షిణాఫ్రికా అయిదు వికెట్ల నష్టానికి 626 పరుగులు చేసింది. లారా రికార్డును బ్రేక్ చేయడానికి ప్రయత్నించకుండా ముల్డర్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేశాడు. ఈ నిర్ణయాన్ని గేల్.. ఓ రేడియో షోలో మాట్లాడుతూ వ్యతిరేకించాడు.'నాకే గనక 400 పరుగులు చేసే అవకాశం వస్తే, నేను తప్పకుండా చేయడానికే ప్రయత్నిస్తా. ఎందుకంటే ఇలాంటి అవకాశాలు మళ్లీ మళ్లీ రావు. ఎప్పుడు ట్రిపుల్ సెంచరీ చేస్తామో తెలియదు. అందుకే అలాంటి అద్భుతమైన ఛాన్స్ దొరికినప్పుడు దాన్ని సద్వినియోగం చేసుకోవాలి. కానీ వియాన్ ముల్డర్ అలా ఆలోచించలేదు. ఆ రికార్డు బ్రియాన్ లారా పేరు మీదే ఉండాలని కోరుకున్నాడు. కానీ అది నా దృష్టిలో సరైన నిర్ణయం కాదు. నిజానికి ఆ పరిస్థితిలో అతడు కాస్త భయాందోళనకు గురై ఉంటాడు' అని గేల్ అన్నాడు.

వియాన్ ముల్డర్... టెస్ట్ క్రికెట్‌లో ఒక ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. హషీమ్ ఆమ్లా (311*) పేరిట ఉన్న రికార్డ్‌ను అతడు బ్రేక్ చేశాడు. ముల్డర్ చేసిన 367* పరుగులు.. ఇప్పటి వరకు టెస్టుల్లో అయిదో అత్యధిక స్కోరు. అతడు తన ఇన్నింగ్స్‌లో 49 ఫోర్లు, 4 సిక్సర్లు బాదాడు. అలాగే ముల్డర్ కేవలం 297 బంతుల్లోనే ట్రిపుల్ సెంచరీని పూర్తి చేశాడు.